

## అదిగో పులి..

- భీంపూర్ మండలం మాంగిలో సంచారం
- పొలం పనులు చేస్తుండగా పులి కనిపించడంతో పరుగులు తీసిన రైతులు
- సెల్‌ఫోన్‌లో పులి వీడియో రికార్డ్..

## అభివృద్ధిపై దృష్టి సారించాలి

4లో




- ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి
- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- ఆదిలాబాద్ దిశ సమావేశంలో ఎంపీ గోడం నగేష్
- గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, ఉపాధి హామీ, వ్యవసాయ, విద్యుత్. వైద్యవిద్యా రంగాలపై సుదీర్ఘ చర్చ


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 12 జూలై 2025 | ■ 14 పేజీలు


ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోనే గోదావరి ప్రవేశద్వారం బాసర. బాసర జ్ఞాన సరస్వతీ దేవి పుట్టిల్లు. దక్షిణ భారతంలోని ఉన్న ఏకైక చదువుల తల్లి కొలువుదీరిన ప్రసిద్ధ క్షేత్రం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు జరిగిన అనేక ఆందోళన కార్యక్రమాల్లో బాసర పేరును అప్పటి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అందిపుచ్చుకుని ఉద్యమాన్ని రెట్టింపు చేశారు. అమ్మవారి క్షేత్రం అభివృద్ధి సహా బాసరలోనే ఐఐటి ఏర్పాటు విషయంలో కేసీఆర్ బాసరలో భారీ బహిరంగ సభను సైతం ఏర్పాటు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బాసర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. బాసర మాస్టర్ ప్లాన్ పేరుతో 100 కోట్లతో అభివృద్ధి చేస్తామని, నిధులు సైతం విడుదల చేస్తున్నట్లు స్పష్టం చేశారు. దీంతో బాసర రూపురేఖలు మారుతాయని ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలు ఆశించారు కానీ ఆచరణలో అది అమలు కాకపోవడంతో బాసర అభివృద్ధిపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. అయితే బాసర సరస్వతీదేవి ఆలయం సమస్యలకు కేరాఫ్‌గా మారింది. నిత్యం వేలాది మంది భక్తులు వస్తున్నా అందుకు తగ్గట్లు సౌకర్యాలు మాత్రం కనిపించడం లేదు. ఆలయ అభివృద్ధి కోసం ఏడేండ్ల కింద రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఇప్పటివరకు అమలుకు నోచుకోవడం లేదు. మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా ఆర్భాటంగా భూమి పూజ చేసిన గత ప్రభుత్వం ఆ తర్వాత నిధులు మంజూరు చేయడాన్ని విస్మరించింది. దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కొండా సురేఖ మొదటిసారి నేడు బాసరకు వస్తుండగా, ఇప్పటికైనా ఆలయ అభివృద్ధి, బాసర మాస్టర్ ప్లాన్ అమలు చేసి సౌకర్యాలు కల్పించే విధంగా దృష్టిసారించాలని భక్తులు కోరుతున్నారు.

*-ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి*



# సరస్వతీ నమస్తుభ్యం..

### బాసర అమ్మవారి క్షేత్రంపై నిర్లక్ష్యపు నీడలు

# అభివృద్ధి అస్తవ్యస్తం

- సమస్యల వలయంలో బాసర జ్ఞాన సరస్వతీ క్షేత్రం
- మాస్టర్‌ప్లాన్ అమలుకు శంకుస్థాపన చేసి.. నిధులు విడుదల చేయని గత బీఆర్ఎస్ సర్కార్
- పట్టించుకోని ప్రస్తుత ప్రభుత్వం
- నిధులు ఇచ్చి తిరిగి వెనక్కి...!
- రోజురోజుకూ పెరుగుతున్న భక్తులు..
- సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న భక్తులు
- ఆలయంలో ఈవోతోపాటు పలు పోస్టులు ఖాళీ
- అస్తవ్యస్తంగా మారిన పాలన
- నేడు బాసరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



6లో

## ఓరియంట్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

- యూనియన్లకు గుర్తులు కేటాయింపు
- 18న ఎలక్షన్ షెడ్యూల్ ప్రకటన
- గుర్తుల కేటాయింపుతో అమల్లోకి ఎన్నికల కోడ్



7

కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ (అదానీ) కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. శుక్రవారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రాజేశ్వరమ్మ యూనియన్లతో సమావేశం నిర్వహించారు.

## ప్రైవేట్ ఆస్పత్రులపై ఫైర్

- నక్షత్ర హాస్పిటల్‌కు రూ.20 వేల జరిమానా విధించిన కలెక్టర్
- మెడికల్ షాపు లైసెన్స్ సస్పెండ్



## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

### రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

కాంగ్రెస్ జెండా మోసిన వారిని తప్పకుండ పార్టీ గుర్తిస్తోందని, దీనికి తానే ఒక ఉదాహరణ అని రాజ్యసభ సభ్యుడు, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఇన్‌చార్జీ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.

- కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికి గుర్తింపు..
- పార్టీ కోసం ప్రతీ ఒక్కరు కష్టపడి పని చేయాలి..
- బీసీలకు త్వరలో మంచి రోజులు
- నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో అనిల్ కుమార్..



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

2

- లోతట్టు ప్రాంతాల్లో తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం
- ప్రాణహిత ముంపు ప్రాంతాల పరిశీలన..
- గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి



ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఉప్పొంగి ప్రవహిస్తున్న ప్రాణహిత నది ముంపునకు గురైన ప్రాంతాలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం పరిశీలించారు. భారీ వర్షాలతో ఏర్పడే వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కోటపల్లి మండలం సర్పా, వేమనపల్లి మండలం రాచర్ల గ్రామాల్లో ప్రాణహిత నది తీరంలో వరద నీరు పంట చేలలోకి రావడంతో అధికారులు పరిస్థితిని కలెక్టర్‌కు వివరించారు.



## ప్రాణహిత నది ప్రవాహా సరిహద్దు
# గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- ప్రాణహిత ముంపు ప్రాంతాల పరిశీలన
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- చేపలు పట్టడం కోసం, వాగులు దాటొద్దు..
- తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి





**కోటపల్లి, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఉప్పొంగి ప్రవహిస్తున్న ప్రాణహిత నది ముంపునకు గురి అయిన ప్రాంతాలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం సందర్శించారు. భారీ వర్షాలతో ఏర్పడే వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని కోటపల్లి మండలం సర్పా, వేమనపల్లి మండలం రాచర్ల గ్రామాలలో ప్రాణహిత నది తీరంలో వరద నీరు పంట చేలలోకి రావడంతో కోటపల్లి మండల తహశిల్దార్ రాఘవేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మయ్య, సి.ఐ. బన్సీలాల్ లతో కలిసి వరద పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరద కారణంగా నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున చేపలు పట్టేందుకు, వాగులు, నదులు దాటేందుకు ఎవరు వెళ్ళకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలందరికీ తెలిసే విధంగా గ్రామాలలో టాం-టాం వేయించాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. వరద విపత్తి సమయంలో ప్రజల సహాయార్థం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యుత్ బిల్లుల సంబంధిత సమస్యలపై సైతం ఈ నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా చూడాలని, విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎ.ఓ., సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బడి బస్సుల తనిఖీలకు మంగళం

- బడి బస్సుల భద్రతపై అనుమానాలు..
- ఫిట్‌నెస్ చేయించేందుకు ముందుకు రాని వైనం..
- తల్లిదండ్రులను భయపెడుతున్న ప్రమాదాలు
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు







**ఖానాపూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

*ప్రైవేట్ బస్సుల భద్రత గాలిలో దీపంలా మారింది.. క్రమం తప్పకుండా తనిఖీలు చేయకపోవడంతో యాజమాన్యాలకు కలివస్తోంది.. స్కూళ్లు, కాలేజీలు ప్రారంభానికి ముందు హడావిడి చేసే అధికారులు ఆ తర్వాత పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. ఇటీవల జిల్లాలో జరిగిన ప్రమాదాలే ఇందుకు నిదర్శనమని చెప్పవచ్చు.*

ప్రైవేట్ పాఠశాలల బస్సులు అనునిత్యం ఏదో ఒకచోట ప్రమాదానికి గురి అవుతుండడంతో ఇటు విద్యార్థులు, అటు విద్యార్థుల తల్లిదండ్రులు భయపడిపోతున్నారు. రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ బస్సులను సరిగా తనిఖీ చేయకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల బస్సులు సరైన స్థితిలో లేకున్నప్పటికీ, సరిగా ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు సర్టిఫికెట్లు ఇవ్వడం వెనుక అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బస్సులకు ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇవ్వాలని అంటున్నారు. పాఠశాల యజమానులు చూపే ప్రలోభాలకు ఆశపడి బస్సులకు పిట్ నెస్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తే ఇలాగే ప్రమాదాలు సంభవిస్తాయని అంటున్నారు. మండల విద్యాధికారులు ప్రతి పాఠశాలను సందర్శించడం లేదనే అపవాదును మూటకట్టుకుంటున్నారు. బస్సులలో సీట్ల సంఖ్యకు సరిపడా విద్యార్థులు కాకుండా, అపరిమిత సంఖ్యలో విద్యార్థులు ఎక్కడం కూడా ప్రమాదాలకు ఒక కారణమని అంటున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా పాఠశాలల బస్సులను తనిఖీ చేయాలని, పరిమితికి మించి విద్యార్థులను బస్సులలో తీసుకు వెళ్తున్న వారి బస్సులను సీజ్ చేయాలని, బస్సు కండిషన్ బాగు లేకున్నా అటువంటి బస్సులను సీజ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



## కడెం ప్రాజెక్ట్‌కు వరదనీరు

**కడెం, జూలై 11 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు భాగంగా నిర్మల్ జిల్లా లో గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని ప్రాజెక్ట్ లు నిండుకుండలా తడలిస్తున్నాయి. జిల్లా లోని కడం నారాయణరెడ్డి ప్రాజెక్ట్ లోకి భారీగా వరద నీరు చేరడంతో నీటి పారుదల శాఖ అధికారులు శుక్రవారం తెల్లవారుజామున ఒక గేటు ఎత్తి దిగువ ప్రాంతంఅగు గోదావరి లోకి వరద నీటిని అధికారులు వదిలారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 693.325 క్యూసెక్కుల, 700 అడుగులు, 3.144/ 4.699 టీఎంసీ లు ఉండగా ప్రాజెక్ట్ పై భాగమున వర్షాలు కురవడంతో ప్రాజెక్ట్ లోకి వరద నీరు భారీగా చేరుతుంది అని,ప్రాజెక్ట్ లోకి ఇన్ ఫ్లో 4433 క్యూసెక్కుల వరద నీరు చేరుతుంది అని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం నీటి మట్టం 372000 క్యూసెక్కులు, 68150 టీఎంసీలు నీటిమట్టం ఉంది అని, ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో కడం ప్రాజెక్టు కు 18గేట్లు ఉండగా ఒక గేటు ఎత్తి కింది భాగానికి అవుట్ ఫ్లో 4346 క్యూసెక్కుల వరద నీటిని దిగువ బాగమైన గోదావరిలోకి వదిలినట్లు అధికారులు వెల్లడించారు. గోదావరి నది తీరప్రాంతంలో ఉన్న ప్రజలు, పశువుల కాపరులు, గోర్రెల కాపారులు, రైతులు,చేపలు పట్టేవారు గోదావరిలోకి వెళ్లకూడదని అధికారులు హెచ్చరించారు. వరద నీటి ఉధృతిని అధికారులు ఎప్పటికప్పుడు పరి శీలిస్తూ నట్టు నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాథోడ్ విట్టల్ తెలిపారు.



## రైతు ఆత్మహత్యాయత్నం

**కాగజ్‌నగర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**



కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ పాత సార్సాల గ్రామానికి చెందిన రైతు పాముల శ్రీనివాస్ గురువారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. భూ వివాదంలో పోలీసులు తనకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ముందు సెల్ఫీ వీడియో తీస్తూ, ఈస్గాం పోలీసులు లంచం అడిగారని, ఎస్పీ స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. స్థానికులు అతడిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## బడికి వెళ్లేందుకు బాటేదీ..?

**ఇంద్రవెల్లి, జూలై 11 (ప్రభాత సమాచారం)**



ఇంద్రవెల్లి మండలం వడ్గాం పంచాయతీ పరిధిలోని సాకరాం తండా నుంచి మండల కేంద్రంలోని పాఠశాలలకు విద్యార్థులు ఆటోతో పాటు కాలినడకన చేరుకోవాల్సిన పరిస్థితి ఉంది. సాకరాం తండా నుంచి అంజి గ్రామ పంచాయతీ వరకు గల రెండున్నర కి.మీ. రోడ్డు బురదమయం కావడంతో ఆటోలు బురదలో దిగిపోతున్నాయి. విద్యార్థులు ఆటో దిగి నెట్టితేనే కదులుతున్నాయి. ఈ రహదారిని తారురోడ్డుగా మార్చడానికి గత ప్రభుత్వం 2021-22లో రూ.98 లక్షలు మంజూరు చేసింది. గుత్తేదారు పనులు ప్రారంభించారు. ఈ మార్గంలో 400 మీటర్లు అటవీ ప్రాంతంలో ఉందని అటవీశాఖ అధికారులు పనులను నిలిపి వేయించారు. అప్పటి అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి దృష్టికి సమస్య వెళ్లడంతో ఆయన అనుమతి ఇప్పించారు. తీరా బిల్లులు రావడం లేదని గుత్తేదారు పనులు నిలిపివేశారు. అప్పటి నుంచి అలాగే వదిలేశారు. సాకరాం తండా విద్యార్థులు రెండున్నర కి.మీ. బురద రోడ్డులో ప్రయాణించి అంజి గ్రామానికి చేరుకుని అక్కడి నుంచి 3 కి.మీ. దూరంలోని మండల కేంద్రానికి చేరుకోవాల్సి ఉంది.

## ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించుకోవచ్చు

**జన్నారం, జూలై 11 (ప్రభాత సమాచారం)**

మాలలంతా ఐక్యంగా ఉంటేనే తమ హక్కులు సాధించుకోవచ్చని మాల మహానాడు జన్నారం మండల అధ్యక్షుడు దాముఖ కరుణాకర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్లో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి జన్నారం నుంచి భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణలో తమకు న్యాయం జరగలేదని, రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచించి మాలలకు న్యాయం చేయాలని అన్నారు. లేకుంటే మాల సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమానికి బోట్ల సంజీవ్, జక్కుల సురేష్, అక్కావతుల దేవయ్య , సతీష్, తదితరులు బయలుదేరి వెళ్లారు.





# డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి






- వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన
- లక్షెట్టిపేట, దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఏర్పాట్లను పరిశీలించిన మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

**మంచిర్యాల, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆబ్కారీ - మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి-జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యటించనున్నందున అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో నిర్వహించనున్న కార్యక్రమాల సంబంధిత ఏర్పాట్లను డి.సి.పి. ఎ. భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగరావు, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, దండేపల్లి, మంచిర్యాల, హాజీపూర్ మండలాల తహశిల్దార్లు రోహిత్ దేశ్పాండే, రఫతుల్లా, శ్రీనివాస్ రావు దేశ్పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటించనున్నారని, అధికారులు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 13వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో అధికారులు, అనధికారులతో సమావేశమై 12.10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేస్తారని, మధ్యాహ్నం 2 గం.ఎలకు దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్రాజెక్టు (పైలెట్ ప్రాజెక్టు)కు శంఖుస్థాపన చేసి, బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ శంఖుస్థాపన చేసి ప్రజలతో మాట్లాడతారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలను లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, మండల తహసీల్దార్ దిలీప్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజలతో కలిసి పరిశీలించారు. ప్రముఖుల పర్యటన ఉన్నందున అధికారులు సమన్వయంతో పొరపాట్లను తావివ్వకుండా పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# అర్ధరాత్రి విషాదం

## తండ్రి కొడుకు పాము కాటు..చిన్నారిమృతి
## బెల్లంపల్లిలో విషాద ఛాయలు

**బెల్లంపల్లి, జూలై 11 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలో తండ్రి కొడుకుల్ని పాముకాటు వేసిన సంఘటన కలవరం ఈ సంఘటనలో తనయుడు జంగపల్లి వేదన్న(14) మృతి చెందాడు. ఈ సంఘటన పట్టణంలో విషాదం నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని బెల్లంపల్లి బస్తీకి చెందిన జంగపల్లి ప్రవీణ్, జంగంపల్లి వేదన్నాలను శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో నిద్రలో ఉండగా పాము కాటు వేసింది. పాముకాటుతో మెలకువ వచ్చిన తండ్రి జంగపల్లి ప్రవీణ్ లేచి చూశాడు. ఇద్దరినీ పాము కాటు వేసిందని గ్రహించి హుటాహుటిన బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. ప్రాథమిక చికిత్స చేసిన వైద్యులు తండ్రి కొడుకుల్ని మంచిర్యాలకి తరలించారు. చికిత్స పొందుతూ ఆస్పత్రిలో కొడుకు జంగపల్లి వేదన్నా (14) మృతి చెందాడు. సంఘటనలో తండ్రి జంగపల్లి ప్రవీణ్ సేఫ్ అయ్యాడు. వేధన్న మృతితో తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణకు ముందస్తు చర్యలు

## కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నం.08736- 250501 ఏర్పాటు
## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల రక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలు సంభవించినప్పుడు ఏర్పడే వరదలు, విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు, ఆస్తులు నష్టపోకుండా సత్వరమే సేవలు అందించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వరదలు, విపత్తులు సంభవించినప్పుడు సహాయం కోసం ప్రజలు కంట్రోల్ రూమ్ నం.08736- 250501లో సంప్రదించవచ్చని, విద్యుత్ బిల్లులకు సంబంధించిన సమస్యలు సైతం వినియోగదారులు ఈ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. విద్యుత్ బిల్లుకు సంబంధించిన డాక్యుమెంట్లను వాట్సాప్ నం.9492120078కు పంపించాలని తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికార యంత్రాంగం అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందిస్తుందన్నారు.

# విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి



**నిర్మల్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

పోలీస్ శాఖలో పనిచేసే ఉద్యోగులు విధులను సమర్ధవంతంగా నిర్మించుకొని ప్రజలకు చేరువ కావాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. శుక్రవారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో శిక్షణ పూర్తి చేసుకున్న ఆర్ఎస్సైలను సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, "పోలీసు సేవ అనేది ప్రజల రక్షణకోసం, న్యాయం కోసం. క్రమశిక్షణ, జవాబుదారీ తనంతో కూడిన విధులు నిర్వహించడం వలనే పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని పొందవచ్చు" అని పేర్కొన్నారు. ఆర్.ఎస్.ఐలు తమ శిక్షణలో నేర్చుకున్న అనుభవాలను పంచుకుంటూ, భవిష్యత్తులో జిల్లా పోలీసు యంత్రాంగానికి తమవంతు సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఉపేందర్ రెడ్డి పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటి సంరక్షించాలి

## ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం వనమహోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భైంసా గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ... ప్రకృతి సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు వనరక్షణ అత్యంత అవసరమని, ఈ తరానికే కాకుండా భవిష్యత్ తరాలకూ హరితవాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కల సంరక్షణకు కృషి చేయాలనీ కోరారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వమే కాదు, ప్రజలందరి బాధ్యతని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుండే పర్యావరణంపై అవగాహన పెంపొందించాలని, మొక్కల ప్రాముఖ్యతను తెలియజేస్తూ పచ్చదనం, పర్యావరణం పైబాధ్యతను అలవర్చే ఉద్దేశంతో చేపట్టామన్నారు.



# దిందా వాగులో గల్లంతైన యువకుడి మృతదేహం





**బెజ్జూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం దిందా వాగులో గురువారం గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు చింతల మానేపల్లి ఎస్సై నరేష్ తెలిపారు. మండలం దిందుకేతిని గ్రామాల మధ్య గల దింద వాగు లో గురువారం కేతిని గ్రామానికి చెందినసెడమిక సుధాకర్ 18 సంవత్సరాల అనే యువకుడు వాగు దాటే క్రమంలో గల్లంతయ్యారు. చింతలమానపల్లి, పోలీసులు కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టగా, దింద వాగు సమీపంలో కిలో మీటర్ దూరంలో శవమై శుక్రవారం ఉదయం కనిపించినట్లు ఎస్సై తెలిపారు, మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. వాగులో గల్లంతే మృతిచెందడంతో కుటుంబీకులు కన్నీరుగా మున్నీరుగా విలపించారు.

# అభివృద్ధిపై దృష్టి సారించాలి






- ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేయాలి
- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్
- గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, ఉపాధి హామీ, వ్యవసాయ, వైద్యవిద్యా రంగాలపై చర్చ

**ఆదిలాబాద్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని జడ్పీ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా స్థాయి అభివృద్ధి సమన్వయ,సమీక్ష సమావేశాన్ని ఎంపీ అధ్యక్షతన నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలకు మంజూరు చేసిన నిధుల వివరాలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా పరిధిలో చేపడుతున్న కార్యక్రమాల తీరును కలెక్టర్ రాజర్షి షా సమావేశంలో ప్రవేశపెట్టారు. అనంతరం సభ్యులు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా..వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా గత సమావేశంలో ప్రతిపాదించిన విషయాలపై పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్, ప్రధాన మంత్రి గ్రామసభ యోజన,ఉపాధి హామీ పథకం, వ్యవసాయ రంగం,విద్యుత్, వైద్య విద్యారంగంపై ప్రత్యేకంగా చర్చ నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, చేసిన ఖర్చుపై సమీక్ష జరిపారు.అనంతరం ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులను కేటాయిస్తోందని అన్నారు. పథకాల అమలులో ఎటువంటి లోటుపాట్లకు తావివ్వకుండా అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ది పొందేలా కృషి చేయాలని ఆదేశించారు. సమావేశం దృష్టికి వచ్చిన సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తూ.. ఇబ్బందులను తొలగించాలని పేర్కొన్నారు.

**అధికారుల తీరుపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అసంతృప్తి..**

బోథ్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమావేశం దృష్టికి తీసుకువచ్చి కొంత అసహనం వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై అనేక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం లేదని,అండర్ బ్రిడ్జిల వద్ద లైట్లు అమర్చడం లేదని జాతీయ రహదారి శాఖ అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సలోని, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్,సీఈఓ జితేందర్ రెడ్డి,డిఆర్డిఓ రవీందర్ అధికారులు పాల్గొన్నారు. ప్రొటోకాల్ పాటించడంలేదని అధికారులపై ఎంపీ ఆగ్రహం ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొటోకాల్ పాటించడం లేదని ఎంపీ గోడం నగేశ్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అధికారులపై మండిపడ్డారు. శుక్రవారం కలెక్టరేట్ జిల్లా స్థాయి అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల వారీగా సమీక్ష చేస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉపాధి హామీ కింద గిరిజన ఆశ్రమ పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సలోని, జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, డీఆర్డీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు సీఎంఆర్ డెలివరీ త్వరగా ఇవ్వాలి



**నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**

**నిర్మల్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

సీఎంఆర్ (కష్టం మిల్లింగ్ రైస్) డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి గాను సన్న రకం వరి ధాన్యాన్ని మిల్లింగ్ చేయడానికి మిల్లర్లకు ధాన్యాన్ని కేటాయించినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 32,200 టన్నుల సన్న వరి ధాన్యాన్ని మిల్లింగ్ చేసి జూలై 27వ తేదీ లోపు ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. మిల్లర్లు నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వానికి సహకరించాలన్నారు. మిల్లర్ల వారీగా సీఎంఆర్ మిల్లింగ్ పురోగతిని సమీక్షించిన అదనపు కలెక్టర్, డెలివరీని కాలపట్టిక ప్రకారం పూర్తి చేయని మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే వెనుకబడిన మిల్లర్లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ సుధాకర్, అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.



## వంద రోజుల ప్రణాళికతో ముందుకు వెళ్లాలి

**నిర్మల్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు వంద రోజుల ప్రణాళికతో ముందుకు వెళ్లాలని మేనేజర్ శ్రీపాద రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలో 42 వార్డులో 100 రోజుల ప్రణాళిక అభివృద్ధిలో చేపట్టబోయే పనులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్యం వీధిలైట్లు తాగునీటి సరఫరా తదిరపతకాలపై సమీక్ష నిర్వహించి అధికారులకు మార్గం నిర్దేశికం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు సుభాష్ దేవిదాస్ అనిరుద్ పాల్గొన్నారు.

## కుంటాల ఎంపీడీవోగా వనజ

**కుంటాల, జూలై 11 (ప్రభాత సమాచారం)**



కుంటాల ఎంపీడీవోగా వనజ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంచార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న లింబాద్రి నుంచి ఆమె బాధ్యతను స్వీకరించారు. ఎన్నికలకు ముందు బదిలీలో భాగంగా నిజామాబాద్‌కు వెళ్లిన వనజ తిరిగి నిర్మల్ జిల్లాకు బదిలీ చేయడంతో ఆమె కుంటాలను ఎంపీడీవో నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తరలు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోకు అధికారులు లింబాద్రి, రహీం అభినందించారు.

## గిరిజన బాలికల పాఠశాలలో భరోసా టీం అవగాహన

**ఆసిఫాబాద్, జూలై 11 (ప్రభాత సమాచారం)**




ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆసిఫాబాద్ షీటీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ విద్యార్థినులుకు ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికులు , గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, వంటి వాటిపై షీ టీం సభ్యులు స్వప్న,రజని,దినేష్ లు వివరించారు. ముఖ్యఅతిథిగా ఎస్సై తిరుమల భరోసా టీం పాల్గొని మహిళలు విద్యార్థులు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సప్, ఇంస్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసిఫాబాద్ షీ టీమ్ నెంబర్ 8712670564, భరోసా నెంబర్ 8712670561లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుమల పాఠశాల ప్రిన్సిపల్ అరుణశ్రీ , పాఠశాల అధ్యాపకులు షీ టీం సిబ్బంది స్వప్న రజిని దినేష్ భరోసా టీం కోఆర్డినేటర్ జీవిత ఏఎన్ఎం విజయ పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టు నుండి నీటి విడుదల

**నిర్మల్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు వరద పెరగడంతో అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి శుక్రవారం వరద గెట్ ను ఎత్తివేశారు. ప్రాజెక్టు నీటిమట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 693 అడుగులకు చేరుకోవడంతో అధికారులు ఒక గేటు ద్వారా నీటిని విడుదల చేశారు. కడెం ఎగువ ప్రాంతంలో భారీగా వర్షాలు కురవడంతో ముందస్తు జాగ్రత్తగా చర్యలు వీటిని విడుదల చేసినట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టులోకి 43 12 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్టు నీటిపారుదల శాఖ అధికారి తెలిపారు.



## సాఫ్ట్వేర్ నైపుణ్యాలపై అవగాహన

**ఖానాపూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపూర్‌లో యూనిసెఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాఫ్ట్వేర్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించినారు. సాఫ్ట్వేర్ విషయ నిపుణులు సాఫ్ట్వేర్ నైపుణ్యాల గురించి విద్యార్థులకు వివరించినారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ జిల్లా మేనేజర్ సుమలత, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.




## ముందుకొచ్చిన దాతలు.. ప్రారంభం కానున్న మరమ్మత్తులు

**ఖానాపూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

దాతలు ముందుకు రావడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంలో మరమ్మత్తులు ప్రారంభం కానున్నాయి. శుక్రవారం రోజు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మరమత్తు పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసినారు. వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పురాతన భవనం శిథిలావస్థలో ఉండడంతో, గతంలో కళాశాల మైదానంలో నిర్మించిన నూతన భవనంలోకి కళాశాలను మార్చినారు. నూతన భవనము అసంపూర్తిగా ఉండడంతో దాని మరమ్మత్తుల కొరకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి దాతల సహకారం కోరినారు. విషయం తెలుసుకున్న కెటిఎస్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్, సంకల్ప్ స్కూల్ డైరెక్టర్ వినయ్, మనీష్ డ్రెస్సెస్ యజమాని రాజమల్లు, ధనలక్ష్మి డ్రెస్సెస్ యజమాని రవి ముందుకు వచ్చి మరమ్మత్తుల కొరకు ఆర్థిక సహాయం అందించినారు. వీరితోపాటు కళాశాల బోధనేతర సిబ్బంది కూడా ఆర్థిక సహాయం అందించినారు. ఆర్థిక సహాయం అందించిన దాతలకు ప్రిన్సిపాల్ శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపినారు.



# 42 శాతం రిజర్వేషన్ తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

**నిర్మల్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. హైదరాబాద్ లో జరిగే




క్యాబినేట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీఓల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్టంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి నిర్మల్ జిల్లా తో పాటు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.



## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

**ఖానాపూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

అగ్ని ప్రమాదాలపై ఎంపీపీఎస్ గాంధీనగర్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా నివారించవచ్చో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ ఎస్.డి. జావిద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కార్గం ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, అగ్నిమాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నేడు మెగా జాబ్ మేళా

**ఖానాపూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ పట్టణంలో యువతి యువకులకు నిరుద్యోగులకు జాబ్ మేళా ద్వారా గొప్ప అవకాశాన్ని బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ భుఖ్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు శుక్రవారం ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంటుందన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 60 కంపెనీలకు పైన ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వస్తున్నాయని ఈ అవకాశాన్ని చదువుకున్న ప్రతి నిరుద్యోగి ఉపయోగించుకోవాలని వారు కోరారు.

## కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేత



**ఆసిఫాబాద్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించే షైక్ అక్తర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ప్రభుత్వం నుంచి మంజూరైన 8,00,000/- రూపాయల చెక్కును శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డీపీవో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసే విధంగా చూస్తామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అజయ్ వర్మ, సూపరిండెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఖానాపూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఖానాపూర్ ఎంపీడీవో సునీత పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మురికి నీరు నిలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించి పరిసరాల పరిశుభ్రత లోపం వల్ల ప్రజలకు కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించారు.



## చెన్నూరులో బీజేపీ నాయకుల రాస్తారోకో



**చెన్నూరు, జూలై 11 (ప్రభాత సమాచారం)**

పట్టణంలో గోదావరి నదిలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని ట్రాక్టర్ యజమానులు గత ఐదు రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. వీరికి మద్దతుగా శుక్రవారం భాజపా నాయకులు చెన్నూరు పట్టణంలో ఆందోళన చేపట్టారు. స్థానిక పాత బస్టాండ్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడారు. చెన్నూరులో ఇసుక బజార్ కాకుండా శాశ్వతంగా గోదావరి నదిలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మైనింగ్ శాఖ మంత్రిగా ఉన్న వివేక్ ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**మంచిర్యాల, జూలై 11 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీ పరిధిలోని అక్కపల్లి గూడ, పొనకల్ లోని ప్రైమరీ స్కూల్ల లోని విద్యార్థులకు పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ మాట్లాడుతూ.. అక్క పెల్లి గూడ ప్రైమరీ స్కూల్‌లో 25 మంది విద్యార్థులకు, పొనకల్ ప్రైమరి స్కూల్ లో 12 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా బ్యాగులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్,మూల భాస్కర్ గౌడ్, గంగన్న యాదవ్,దుర్గం తిరుపతి, స్కూల్ హెడ్ మాస్టర్లు జాజల శ్రీనివాస్, రాజేశం, టీచర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





## పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు

### ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్

**ఖానాపూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

పశువులను యజమానులు రోడ్లపై నిర్లక్ష్యంగా వదిలిపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ సుందర్ సింగ్ హెచ్చరించారు. గత కొంతకాలంగా ఖానాపూర్ పట్టణ ప్రధాన రహదారిపై పశువులను నిర్లక్ష్యంగా యజమానులు విడిచిపెట్టడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నిసార్లు యజమానులను హెచ్చరించిన వారు బేఖాతరు చేస్తున్నారని దీనిని సహించేది లేదని హెచ్చరించారు. ప్రస్తుతం పశువుల యజమానులకు 1000 ఫైన్ వేస్తున్నామని పశువులను గోశాలకు తరలించి యజమానులపై తగు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కమిషనర్ హెచ్చరించారు. శుక్రవారం రోడ్లపై ఉన్న పశువులను మున్సిపల్ సిబ్బంది గోశాలకు తరలించారు. సూపర్వైజర్ మానాల శంకర్ ఆధ్వర్యంలో సిబ్బంది పశువులను తరలించారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలి

**ఉట్నూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు మంచి విద్యను బోధించాలని ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా ఆదేశించారు. శుక్రవారం ఉట్నూర్ లోని ఐటీడీఏ కార్యాలయంలో డిడి, ఏటిడబ్ల్యూఓ తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిసిసి ద్వారానే సరుకులను హాస్టళ్లకు సరఫరా చేయాలన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన భోజనం పెట్టినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని ఆమె తెలిపారు. ఐటిడిఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చేపట్టాలి



మండల విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ వినతిపత్రం అందజేత

**కాగజ్‌నగర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మండల విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయిక్రిష్ణ మాట్లాడుతూ అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని, వెంటనే పెంచిన ఫీజులను తగ్గించాలని కోరారు. అర్హత లేని ఉపాధ్యాయులను నియమించి వారికి చాలీచాలని జీతాలు ఇస్తూ విద్యార్థులకు అన్యాయం చేసే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కనీస సౌకర్యాలు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా నడిచే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనేక ప్రభుత్వ పాఠశాలలో నీరు నిలిచి విద్యార్థులకు నడవడానికి కూడా కష్టంగా ఉందని, దీని వల్ల విద్యార్థులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో సమ యపాలన పాటించని ఉపాధ్యాయులపై దృష్టి సారించి, చర్య లు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కొట్రంగి కార్తీక్, దేవిశ్రీ, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోనే గోదావరి ప్రవేశద్వారం బాసర. బాసర జ్ఞాన సరస్వతీ దేవి పుట్టిల్లు. దక్షిణ భారతంలోని ఉన్న ఏకైక చదువుల తల్లి కొలువుదీరిన ప్రసిద్ధ క్షేత్రం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు జరిగిన అనేక ఆందోళన కార్యక్రమాల్లో బాసర పేరును అప్పటి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అందిపుచ్చుకుని ఉద్యమాన్ని రెట్టింపు చేశారు. అమ్మవారి క్షేత్రం అభివృద్ధి సహా బాసరలోనే ఐఐటి ఏర్పాటు విషయంలో కేసీఆర్ బాసరలో భారీ బహిరంగ సభను సైతం ఏర్పాటు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బాసర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించారు. బాసర మాస్టర్ ప్లాన్ పేరుతో 100 కోట్లతో అభివృద్ధి చేస్తామని, నిధులు సైతం విడుదల చేస్తున్నట్లు స్పష్టం చేశారు. దీంతో బాసర రూపురేఖలు మారుతాయని ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలు ఆశించారు కానీ ఆచరణలో అది అమలు కాకపోవడంతో బాసర అభివృద్ధిపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. అయితే బాసర సరస్వతీదేవి ఆలయం సమస్యలకు కేరాఫ్‌గా మారింది. నిత్యం వేలాది మంది భక్తులు వస్తున్నా అందుకు తగ్గట్లు సౌకర్యాలు మాత్రం కనిపించడం లేదు. ఆలయ అభివృద్ధి కోసం ఏడేండ్ల కింద రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఇప్పటివరకు అమలుకు నోచుకోవడం లేదు. మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా ఆర్భాటంగా భూమి పూజ చేసిన గత ప్రభుత్వం ఆ తర్వాత నిధులు మంజూరు చేయడాన్ని విస్మరించింది. దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కొండా సురేఖ మొదటిసారి నేడు బాసరకు వస్తుండగా, ఇప్పటికైనా ఆలయ అభివృద్ధి, బాసర మాస్టర్ ప్లాన్ అమలు చేసి సౌకర్యాలు కల్పించే విధంగా దృష్టిసారించాలని భక్తులు కోరుతున్నారు.

-ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి



# సరస్వతీ నమస్తుభ్యం..

బాసర అమ్మవారి క్షేత్రంపై నిర్లక్ష్యపు నీడలు

# అభివృద్ధి అస్తవ్యస్తం

- సమస్యల వలయంలో బాసర జ్ఞాన సరస్వతీ క్షేత్రం
- మాస్టర్‌ప్లాన్ అమలుకు శంకుస్థాపన చేసి.. నిధులు విడుదల చేయని గత బీఆర్ఎస్ సర్కార్
- పట్టించుకోని ప్రస్తుత ప్రభుత్వం
- నిధులు ఇచ్చి తిరిగి వెనక్కి...!
- రోజురోజుకూ పెరుగుతున్న భక్తులు..
- సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న భక్తులు
- ఆలయంలో ఈవోతోపాటు పలు పోస్టులు ఖాళీ
- అస్తవ్యస్తంగా మారిన పాలన
- నేడు బాసరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



బాసర సరస్వతీదేవి ఆలయం సమస్యలకు కేరాఫ్‌గా మారింది. నిత్యం వేలాది మంది భక్తులు వస్తున్నా అందుకు తగ్గ ట్లు సౌకర్యాలు మాత్రం కనిపించడం లేదు. ఆలయ అభివృద్ధి కోసం ఏడేండ్ల కింద రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఇప్పటివరకు అమలుకు నోచుకోవడం లేదు. మాస్టర్ ప్లాన్ అమలులో ఆర్భాటంగా భూమి పూజ చేసిన గత ప్రభుత్వంతర్వాత నిధులు మంజూరు చేయడాన్ని విస్మరించింది. కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి బాసర మాస్టర్ ప్లాన్ అమలు చేసి సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

### మాస్టర్ ప్లాన్ కోసం 100 కోట్లు...

బాసర సరస్వతి క్షేత్రం అభివృద్ధి కోసం వంద కోట్లు కేటాయిస్తూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది తెలంగాణలో ఉన్న యాదగిరిగుట్ట, వేములవాడ, కొండగట్టు సహా ఇతర ప్రముఖ దేవాలయాల అభివృద్ధిలో భాగంగా బాసర అమ్మవారి క్షేత్రాన్ని సైతం అభివృద్ధి చేసేందుకు అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించింది. దీంతో బాసర భారీగా అభివృద్ధి చెందుతుందని భక్తులతో పాటు జిల్లా వాసులు ఆశించారు ఈ నేపథ్యంలోనే బాసర ప్రాంతంలో రియల్ ఎస్టేట్ విపరీతంగా పెరిగిపోవడంతో ఆ ప్రాంతంలో పెట్టుబడులు కూడా విపరీతంగా పెట్టారు. ఐఐటీ ఏర్పాటు స్థానంలో త్రిబుల్ ఐటీ ఏర్పాటు అయినప్పటికీ ఈ ప్రాంతం ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుందని అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్ అమలు చేస్తుందని భక్తులు, ఈ ప్రాంత ప్రజలు భావించారు. జిల్లా ప్రముఖులతోపాటు హైదరాబాద్ సహా మహారాష్ట్ర ప్రాంత వాసులు ఈ ప్రాంతంలో ఖరీదైన స్థలాలు కూడా కొనుగోలు చేశారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఆలయ అభివృద్ధితోపాటు గోదావరి నది వద్ద ఏర్పాట్లు, రింగు రోడ్డు, బాసర రైల్వే స్టేషన్ వద్ద అభివృద్ధి పనులు, ఆలయ సమీపంలో పార్క్, ఇతర వసతులు, నూతన వసతి గృహాలు ఇలా అనేకంగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు ప్రచారం జరిగింది.

### 50 కోట్లు ఇచ్చినట్టే ఇచ్చి...

బాసర మాస్టర్ ప్లాన్ కోసం 100 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం జీవోను కూడా విడుదల చేసింది. అప్పటి దేవాదాయ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ జిల్లా వాసి కావడంతో బాసర మాస్టర్ ప్లాన్ సకాలంలో పూర్తి అవుతుందని ఆశించారు. 100 కోట్ల అభివృద్ధి నిధుల్లో భాగంగా ముందుగా 50 కోట్లు విడుదల చేస్తూ జీవో కూడా జారీ అయింది. ఆ నిధులను ఖర్చు చేసే విషయంలో అధికార యంత్రాంగం చర్యలు చేపట్టే క్రమంలోనే నిధుల విడుదలపై సందిగ్ధం ఏర్పడింది. ఆ తర్వాత నిధుల విడుదలపై ప్రభుత్వం నుంచి స్పందన లేదు. 50 కోట్ల నిధులు తిరిగి వెనక్కి మళ్లించారని అధికార వర్గాలు తేల్చేశాయి. దీంతో బాసర మాస్టర్ ప్లాన్ ఫైల్ పెండింగ్‌లో పడింది. ఇప్పట్లో పనులు ప్రారంభం అయ్యే అవకాశాలు లేవని చెబుతున్నారు. గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో బాసర మాస్టర్ ప్లాన్ పెండింగ్‌లో పడటం భక్తులతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను నిరాశ పరుస్తోంది.

### ఆదాయం ఘనం.. సౌకర్యాలు శూన్యం..

భక్తుల సంఖ్యతో పాటు కరోనా అనంతరం గత మూడేళ్లుగా ఆలయాదాయంలోనూ నిలకడైన వృద్ధి కన్పిస్తోంది. గతంలో రూ.11 కోట్లుగా ఉన్న ఆలయ ఆదాయం 2015-16లో రూ.20 కోట్లుగా నమోదైంది. అప్పటి నుంచి ఆదాయ సముపార్జనలో బాసర ఆలయం ముందున్న, వసతుల పరంగా ఇక్కడ చాలా లోటుపాట్లు ఉన్నాయి. భక్తులకు సేవలు అందించేందుకు సరిపడా సిబ్బంది కూడా ఇక్కడ లేరు. ముప్పై సంవత్సరాల కిందట, అప్పటి అవసరాల మేరకు నియమితులైన సిబ్బందే ఆలయంలో ఇప్పటికీ విధులు నిర్వర్తిస్తున్నారు. గత 15 ఏళ్లుగా ఎటువంటి అభివృద్ధి పని చేపట్టలేని పరిస్థితి. గతంలో జరిగిన వసంత పంచమి, మూల నక్షత్రం ఉత్సవాలకు లక్షల మందికి పైగా భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చినప్పుడు ఆలయ సమస్యలు కళ్లకు కట్టాయి. చిన్నారులు గంటల తరబడి క్యూ లైన్లలో అలమటిస్తూ, తాగడానికి గుక్కెడు నీళ్లు దొరక్క అలమటించిన తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. కనీస వసతులైన తాగునీరు, విశ్రాంతి సముదాయాలు, చివరకు మూత్రశాలలు, మరుగుదొడ్లు కూడా సరిపడా లేకపోవడం దర్శనార్థం వచ్చే అమ్మవారి భక్తులకు అవస్థలే మిగులుస్తోంది.

### బాసర నిధులు ఏమైనట్లు..

గత సీఎం కేసీఆర్ హయంలో బాసర ఆలయ అభివృద్ధికి 50 కోట్ల నిధులు మంజూరు కాగా అందులో కొంత మేర అంటే దాదాపు 8 కోట్ల వరకు ఆలయ అభివృద్ధికి ఖర్చు చేసినట్లు తెలుస్తుంది. మిగిలిన ఆ నిధులు కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి వెనుకకు తీసేసుకుందని కొందరు.. మరికొందరేమో అలాగే ఉన్నాయాని చెప్పుకొస్తున్నారు. దీంతో అసలు నిధులు ఉన్నాయా వెనుకకు వెళ్ళిపోయాయ అని భక్తులు అయోమయంలో ఉన్నారు.

### దర్శనం నరకప్రాయం..

కనీసం దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూ కాంప్లెక్స్‌లు నిర్మించలేదు. ఫలితంగా ఉత్సవాలు, రద్దీ సమయంలో భక్తులు వానకు నానుతూ, ఎండకు ఎండుతూ గంటల తరబడి రోడ్లపై పడిగాపులు పడాల్సి వస్తోంది. అక్షరాభ్యాసం నిమ్మితం చిన్నారులతో కలిసి వస్తున్న వారికి ఇది నరక ప్రాయమవుతోంది.

### ప్లాన్ ప్రకటించి.. పైసలివ్వని గత ప్రభుత్వం...

బాసరను అభివృద్ధి చేయాలన్న డిమాండ్లు రావడంతో 2018లో జిల్లాకు వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్ బాసరను యాదాద్రి తరహాలో అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఈ పనుల కోసం రూ.50కోట్లు మంజూరు చేస్తూ486 జీవోను సైతం జారీ చేశారు. తర్వాత కర్నాటకలోని శృంగేరి పీఠాధిపతుల సూచన మేరకు ఆలయ పునర్నిర్మాణ ప్రణాళికను రెడీచేశారు. అప్పటి దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కలిపి అభివృద్ధి పనులకు భూమిపూజ సైతం చేశారు. తర్వాత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు.

### అడుగడుగునా సమస్యలే..

అమ్మవారి దర్శనంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించేందుకు నిత్యం వేలాది మంది బాసర ఆలయానికి వస్తుంటారు. ఆలయం వద్ద క్యూలైన్లు, వసతి గృహాలు, తాగునీటి సౌకర్యం, మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే గోదావరి స్నానవాటికల వద్ద కనీస సౌకర్యాలు, దుస్తులు మార్చుకునేందుకు గదులు కూడా లేకుండాపోయాయి. దీంతో మహిళా భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఘాట్ల వద్ద సరైన రక్షణ ఏర్పాట్లు కూడా లేకపోవడంతో పలువురు గోదావరిలో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు గోదావరి పుణ్యస్నానాలు ఆచరించేందుకు వెళ్లి పదుల సంఖ్యలో మృత్యువాత పడ్డారు. ఇది నిత్యకృత్యంగా మారింది.

### భద్రతపై భరోసా కరువు..

బాసర సరస్వతీదేవి ఆలయ భద్రతపై అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. గతంలో ఆలయంలో చోరీ జరిగినా పకడ్బందీ చర్యలు తీసుకోవడంలో అధతికారులు విఫలం అయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. భద్రతా సిబ్బందిపై సరైన పర్యవేక్షణ లేకపోవడం, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సిస్టంపై నియంత్రణ లేకపోవడంతో పలుమార్లు భద్రతాపరమైన సమస్యలు ఏర్పడుతున్నాయి.

### ఇన్‌చార్జి ఈవో, ఖాళీగా పలు పోస్టులు...

బాసర ఆలయంలో ఇన్‌చార్జి ఈవో పాలన ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ముగ్గురు ఈవోలు మారారు. ప్రస్తుతం బాసర నుంచి దాదాపు 200కిలోమీటర్ల దూరంలో ఉన్న కీసర గుట్ట ఈవోను బాసర ఇన్‌చార్జి ఈవోగా కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. దీంతో ఈవో బాసరలో పూర్తిగా సేవలందించలేక పోతున్నాడు. అంతేగాకుండా పలు కీలకమైన పోస్టులు ఇంజినీరింగ్ విభాగం, సూపరింటెండెంట్ విభాగాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. ఉత్సవాలు, సెలవుల సమయంలో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వస్తున్నారు. కాని ఆ సమయంలో అధికారులు చేతులెత్తే పరిస్థితి ఏర్పడుతుంది. ఆలయంలో సిబ్బంది కొరతనే ప్రధాన కారణం. ఇక అమ్మవారి అన్న ప్రసాదం, లడ్డు, పులిహోర వంటి వాటిలో కూడా నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని భక్తులు విమర్శిస్తున్నారు. నిబంధనలకు అనుగుణంగా ప్రసాదాలు తయారు చేయడం లేదన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

# ఓరియంట్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

## యూనియన్లకు గుర్తులు కేటాయింపు - 18న ఎలక్షన్ షెడ్యూల్ ప్రకటన

**కాసిపేట, జూలై 11 (ప్రభాత సమాచారం)**
కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ (అదానీ) కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. శుక్రవారం ఆదిలాబాద్‌లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రాజేశ్వరమ్మ కార్మిక యూనియన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రహస్య బ్యాలెట్ ఎన్నికల విధానం, గుర్తులపై చర్చించారు. ఐదు యూనియన్లకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండగా.. గుర్తులు కేటాయించారు. ఫ్లైట్, త్రిశూలం, తరాజు, పులి, చక్రం సింబల్స్‌ను కేటాయించారు. 11 మంది ట్రైనీ కార్మికులు ఉండగా, వారికి ఓటు వేయడానికి అర్హత ఓరియంట్ సిమెంట్ పర్మినెంట్ వర్కర్స్ లోకల్ యూనియన్(ఈ-2831) అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై అధికారులు పరిశీలించి తుది నిర్ణయం ప్రకటించనున్నారు. మొత్తం 266 మంది ఓటర్లు ఉండగా అభ్యంతరాల పరిశీలన అనంతరం ఓటర్ లిస్ట్‌ను ప్రకటించనున్నారు. ఈ నెల 18న మరోసారి సమావేశం నిర్వహించి ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. గుర్తులు కేటాయించడంతో ఇక నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి రానున్నదని ప్రకటించారు. సమావేశంలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్మికులు, ఓరియంట్(అదానీ) కంపెనీ అధికారులు పాల్గొన్నారు.



# నాటి మొక్కలను సంరక్షించాలి

**కాగజ్‌నగర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**
మొక్కలు విరివిగా నాటి సంరక్షించాలని డివిజనల్ మేనేజర్ శ్రావణి అన్నారు. కాగజ్‌నగర్ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీఎఫ్‌డీసీ) డివిజన్ కార్యాలయంలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు ప్రతి ఒక్కరూ నాటాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ గోగుల సురేష్ కుమార్, లక్ష్మణ్, జలపతి, వసతి గృహ సంక్షేమ అధికారి ఆర్.కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

**జైనూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పవర్‌గూడ, జండాగూడ, లేండిగూడ తదితర గ్రామాల్లో మార్కెట్ కమిటి చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తదితరులు మొక్కలు నాటారు. మొక్కల వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామీణ ప్రజలకు వివరిస్తు సాధ్యమైనంత వరకు ఎక్కువగా మొక్కలు నాటాలని సూచించారు. ఉపాధి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి పొలం గట్లు, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని కోరారు. గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎపీవో నగేష్, ఎంపీవో మోహన్ తదితరులు పర్యవేక్షించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 2 వేలకు పైగా మొక్కలు నాటాలని అధికారులు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు మేస్రాం అంబాజీ, కోటేష్, మార్కెట్ డైరెక్టర్ పంద్ర షేకు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పెంచికలపేట మండలంలో ఎస్సై అనిల్‌కుమార్ మొక్కలు నాటారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎంపీడీఓ ఆల్బర్ట్, ఎఫ్ఆర్వో అనిల్‌కుమార్‌తో కలిసి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీవో సతీష్, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సంక్షేమ వసతి గృహాల తనిఖీ

## ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
## ఎస్సీ డీడీ దుర్గా ప్రసాద్



**చెన్నూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**
వర్షా కాలంలో అపరిశుభ్ర వాతావరణంతో విద్యార్థులకు విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని, జాగ్రత్తలు తీసుకోవాలని ఇంచార్జీ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్ ఆదేశించారు. నియోజకవర్గంలోని భీమారం ఎస్సీ బాలుర హాస్టల్, చెన్నూర్ ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలతో పాటు కోటపల్లి ఎస్సీ బాలుర వసతి గృహాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు సమకూర్చిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వంటగది, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గదులను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఆయన వెంట భీమారం బాలుర హాస్టల్ వార్డెన్ ఎన్ మల్లేశ్, చెన్నూర్ ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ కే సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.



# ఫుట్ బల్ పోటీల్లో విజేతగా నిజామాబాద్

**రామకృష్ణాపూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**
రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఠాగూర్ క్రీడా మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన అండర్ 13 బాలికల రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ లీగ్ పోటీలు గురువారంతో ముగిశాయి. 12 జట్లుతో నిర్వహించిన ఈ పోటీల్లో గురువారం ఫైనల్ కు ఖమ్మం, నిజామాబాద్ జట్లు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ లో నిజామాబాద్ విజేతగా నిలిచింది. ఖమ్మం జట్టు పోరాడి ఓడింది. విజేతగా నిలిచిన నిజామాబాద్ జట్టుకు మందమర్రి సింగరేణి జీఎం దేవేందర్, పుర కమిషనర్ గద్దె రాజు, పట్టణ ఎస్సై రాజశేఖర్ ల చేతుల మీదగా ట్రోఫీని అందజేశారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని పుర కమిషనర్ గద్దె రాజు అన్నారు.

# పేదల సంక్షేమానికి కృషి

**మందమర్రి, జూలై 11 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ నాయకులు ఎగుడ రాయమల్లు అన్నారు. శుక్రవారం మండలంలోని సారంగపల్లి గ్రామానికి చెందిన మహిపాల్, రాజయ్యలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితులకు అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యమిస్తుందన్నారు. అంతే కాకుండా నిరుపేదల వైద్య సహాయానికి సహాయ సహకారాలు అందిస్తుందని దీనిలో భాగంగా మండలంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.



# ముంపునకు గురైన పంటల పరిశీలించిన అధికారులు

**పెంచికల్‌పేట, జూలై 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కమ్మర్‌గాం, మురళీగూడ, జిల్లెడ గ్రామాల్లో ప్రాణహిత వరద ఉధృతికి నీట మునిగిన పంటలను శుక్రవారం ఎంపీడీవో ఆల్బర్ట్ పరిశీలించారు. నష్ట పోయిన రైతుల పంట పొలాలను సందర్శించి రైతులో మాట్లాడారు. ప్రజలతో మాట్లాడుతూ భారీ వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఎవరు కూడా ప్రవాహక సమీప ప్రాంతాలకు వెళ్లకూడదని, చేప వేటక ఇతర ఏ విధమైన పనులు కూడా నది తీరం, వాగు ఉన్న ప్రాంతాల వద్ద వెళ్లకూడదన్నారు. పంట నష్టం జరిగిన ప్రాంతాలను ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాకేష్, గణేష్, ప్రశాంత్, రాజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. దహెగాం మండలంలో ప్రాణహిత బ్యాక్‌వాటర్, పెద్దవాగు వరద ఉధృతిలో ముంపుకు గురైన పంటలను ఎంపీడీఓ ఆల్బర్ట్ శుక్రవారం పరిశీలించారు. దిగిడ, రాంపూర్, యొట్లగూడ గ్రామాల్లో తిరిగి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఎవరు కూడా ప్రవాహక సమీప ప్రాంతాలకు వెళ్లకూడదని, చేప వేటక ఇతర ఏ విధమైన పనులు కూడా నది తీరం, వాగు ఉన్న ప్రాంతాల వద్ద వెళ్లకూడదన్నారు.



# రెండవ రోజూ ముంచెత్తిన వరద

- ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాణహిత, పెన్‌గంగ
- వందలాది ఎకరాల్లో నీట మునిగిన పంటలు
- అనేక గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- పంటలను పరిశీలించిన అధికారులు
- అడ ప్రాజెక్టుకు పోటెత్తిన వరద.. గేట్ల ఎత్తివేత

**వేమనపల్లి, జూలై 11 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాణహిత నది ఉగ్రరూపం దాల్చింది. శుక్రవారం రోండో రోజూ వరద ఉధృతి కొనసాగింది. ఆసిఫాబాద్ జిల్లాలోని కుమ్రం భీం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో నదిలోకి భారీగా వరద వచ్చి చేరుతున్నది. నది సమీపంలోని కల్లెంపల్లి, ముక్కిడిగూడెం, జాజులపేట, సుంపుటం, వేమనపల్లి, నీల్వాయి, కేతనపల్లి, ముల్కలపేట, రాచర్ల గ్రామాల్లో సుమారు 1500 ఎకరాల పత్తి పంట నీట మునిగిపోయింది. వేమనపల్లి -సుంపుటం మధ్యలో ఉన్న రహదారిపై ప్రాణహిత నది వరద చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వేమనపల్లి నుంచి కల్లెంపల్లికి వెళ్లే ఆర్టీసీ బస్సును నిలిపివేశారు. అలాగే సుంపుటం, ముక్కిడిగూడెం, జాజులపేట, కల్లెంపల్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ముల్కలపేట- రాచర్ల మధ్యలోని రహదారి నది వరదలో మునిగిపోగా, ఈ రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో కోటపల్లి మండలం పారుపెల్లి గ్రామం మీదుగా చెన్నూరుకు వెళు తున్నారు. మండల తహసీల్దార్ సంధ్యారాణి, నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ నది ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. ప్రాణహిత నదిలో పడవలు నడపవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసరమైతే డయల్ 100, కంట్రోల్ రూమ్ నంబర్ : 08736-250501కు సమాచారం అందించాలని సూచించారు. ప్రాణహిత నది బ్యాక్ వాటర్‌తో మునిగిన రోడ్లను శుక్రవారం జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ పరిశీలించారు. రాచర్ల -ముల్కలపేట మధ్యలో ఉన్న రహదారి నీట మునిగిపోవడంతో పరిశీలించారు. వాహనదారులు వెళ్లకుండా బారీకేడ్లను ఏర్పాటు చేశారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని మొట్లగూడ, రాంపూర్, దిగడ గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. శుక్రవారం ఎంపీడీవో ఆల్బర్ట్ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్,విజయ్, రాబ్బాస్ పాల్గొన్నారు.



**అడ ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తివేత...**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం సమీపంలోని కుమ్రం భీం (అడ) ప్రాజెక్టు నిండు కుండలా మారింది. శుక్రవారం ప్రాజెక్టు మూడు గేట్లు 0.8 మీటర్ల మేర ఎత్తి 4.3 టీఎంసీల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 243 మీటర్లు కాగా, శుక్రవారం ఉదయం నాటికి 235.800 మీటర్లకు చేరుకొంది. ప్రాజెక్టు సామర్థ్యం 10.393 టీఎంసీలు కాగా, ఇప్పటి వరకు 5395 టీఎంసీలకు చేరిందని అధికారులు తెలిపారు. ఇన్‌ఫ్లో 5.7 టీఎంసీలుండగా, 4.7 టీఎంసీల నీటిని దిగువకు వదులుతున్నట్లు తెలిపారు. సమీప గ్రామాల ప్రజలు చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు సూచించారు. నదీ ప్రవాహం ఉధృతంగా ఉందన్నారు.



# అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆదిలాబాద్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

హెచ్‌సీఎల్ టెక్ ఆధ్వర్యంలో సాఫ్ట్వేర్ రంగంలో ఇంటర్మీడియేట్ చదివిన విద్యార్థులకు అందజేస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర సంక్షేమ పాఠశాల ఆవరణలో శుక్రవారం మెగా జాబ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తే రాష్ట్రంలోని హైదరాబాద్ తో పాటు ఏపీలోని విజయవాడలో గల హెచ్‌సీఎల్ శాఖలలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అనంతరం మంచి ప్యాకేజీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీఐఈవో జాదవ్ గణేష్, హెచ్‌సీఎల్ కో-ఆర్డినేటర్ రాజేశ్, స్టార్ 50 కో-ఆర్డినేటర్ మారుతిశర్మ, విద్యార్థులున్నారు.




# పరగడుపునే పుదీనా ఆకులను తింటే..

## మందుల కంటే పవర్ ఫుల్..!!



**ప్రభాత సమాచారం, న్యూస్ డెస్క్**

పుదీనా ఆకులు జీర్ణ వ్యవస్థకు ఎంతగానో మేలు చేస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే ఈ ఆకు లను తింటే ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పుదీనా ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. పుదీనా ఆకులను తినడం వల్ల దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. నోరు ఆరోగ్యంగా ఉంటుంది. పుదీనా ఆకులను ఉదయం తింటే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. ఇది క్యాలరీలు ఖర్చయ్యేలా చేస్తుంది. దీంతో కొవ్వు కరుగుతుంది.

- అధిక బరువు తగ్గుతారు. ఖాళీ కడుపుతో ఈ ఆకులను తింటే శరీరం లోని వ్యర్థాలు బయటకు పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది.



- ముఖ్యంగా లివర్, కిడ్నీలు క్లీన్ అవుతాయి. ఆయా భాగాల పనితీరు మెరుగు పడుతుంది.
- పుదీనాలో ఉండే మెంథాల్ సహజసిద్ధమైన డికంజెస్టెంట్‌గా పనిచేస్తుంది. దీని వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది.
- శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దగ్గు, జలుబు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.
- పుదీనాను తీసుకోవడం వల్ల దాని వాసనకు, అందులో ఉండే సమ్మేళనాలకు ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి.
- పుదీనాలో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, రోజ్‌మరినిక్ యాసిడ్, ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి ఉంటాయి. ఇవన్నీ ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గి స్తాయి. పుదీనాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.
- చర్మంలో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతాయి. దీని వల్ల మొటిమ లు, మచ్చలు, ఇతర చర్మ సమస్యలు తగ్గిపోతాయి. పుదీనా ఆకులను పరగడుపునే 5 నుంచి 7 నమిలి తినాలి. ఇలా.. పుదీనా ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు పొందవచ్చు.

# వణికించిన 'కడెం'

**ఆ ఘటనకు నేటితో మూడేళ్లు**

**ప్రాజెక్టుకు అత్యధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మతు**

**వరద తెలిసేలా స్కాడా వ్యవస్థ ఏర్పాటు**



**కడెం, జూలై 11 (ప్రభాత సమాచారం)**

మూడేళ్ల క్రితం భారీ వర్షాలు, వరదలతో స్థాయికి మించి కడెం ప్రాజెక్టు ఉప్పొంగింది.. ఒక దశలో ప్రాజెక్టు కూలిపోతుందా అనే సందేహం నెలకొంది.. రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికార యంత్రాంగాన్ని నిర్మల్ నియోజవర్గ ప్రజలను గడగడలాడించిన కడెం ప్రాజెక్టు ఘటనకు నేటితో మూడేళ్లు.. కడెం ప్రాజెక్ట్ దిగువ ప్రాంతవాసులకు ఇది మరిచిపోలేని ఘటన. ఆ ఘటనను తలుచుకుంటే ఇప్పటికీ ఒంటిపై రోమాలు నిక్కబొడుచుకుంటా యి. అదే కడెం ప్రాజెక్ట్కు పోటెత్తిన భారీ వరద. ప్రళయాన్ని తలపించిన ఈ ఘటన ప్రాజెక్ట్ అధికారు లతోపాటు దిగువనున్న గ్రామాల ప్రజలకు 48 గం టలు కంటిమీద కునుకులేకుండా చేసింది. 2022 సంవత్సరం జూలై నెల.. 12, 13 తేదీల్లో కడెం ప్రాజెక్ట్ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో భా రీ వరదలు ముంచెత్తాయి. ఈ ప్రళయం ప్రాజెక్ట్ అధికారులు, సిబ్బందితోపాటు లోతట్టు గ్రామాల ప్రజలను భయపెట్టింది. ఈ సంఘటన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలతో ప్రాజెక్టుపే సురక్షితం చేసేందుకు కృషి చేసింది. గతేడాది మరమ్మతు పూర్తి చేసిన ప్రభుత్వం ఈ ఏడాది కూడా ముందస్తు మరమ్మతులతో ప్రాజెక్టును బలోపేతం చేసింది. సమాచార వ్యవస్థలో సంస్కరణలు గతంలో అనూహ్యంగా వచ్చిన భారీ వరదలు ఇరిగే షన్ అధికారులనూ అయోమయంలోకి నెట్టాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్ వద్ద స్కాడా వ్యవస్థను ఏ ర్పాటు చేశారు. దీని ద్వారా ప్రాజెక్ట్ పరీవాహక ప్రాంతాలైన కుప్టి, ఇటిక్యాల, యాపల్గూడ, కుమా రి, తర్నం, సత్తుగూడ, రాంనగర్ తదితర గ్రామాల నుంచి వచ్చే వరదల సమాచారాన్ని ముందుగానే తెలుసుకునే అవకాశముంది. అలాగే ఈ గ్రామాల్లో భారీ వర్షాలు, వరదల సమయంలో అధికారులకు సమాచారం అందేలా పటిష్ట సమాచార వ్యవస్థ ఏర్పాటు చేశారు. దీంతో ముందస్తు హెచ్చరికలతో ప్రజలు అప్రమత్తం అయ్యే అవకాశముంది. మరమ్మతులతో బలోపేతం 2022 జూలై 12, 2023 జూలై 21 తేదీల్లో వచ్చిన భారీ వరదల కారణంగా ప్రాజెక్టు తీవ్ర నష్టం వా టిల్లింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.9.46 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. గతేడాది ప్రాజెక్ట్ ఎలాంటి ఇబ్బందులు ఎదు ర్కోలేదు. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభానికి ముందే 18 వరద గేట్లకు గ్రీసింగ్, కౌంటర్ వెయిట్ రోప్స్, గ్యాలరీ మరమ్మతులను రూ.12 లక్షలతో పూర్తి చేశారు. అలాగే పెయింటింగ్, లైటింగ్ ఏర్పా టు, సిల్ట్ గేట్లు, సీపేజ్ సమస్యలు పరిష్కరించారు. ఇరిగేషన్ ఉన్నతాధికారులు ప్రాజెక్టును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



## రేణు దేశాయ్ కు అనారోగ్యం..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ తరచు ఏదో ఒక విషయం గురించి వార్తల్లో నిలుస్తుంటారు. అయితే తాజాగా ఆమె ఇన్ స్టాగ్రామ్ లో కూతురు ఆద్యతో కలిసి ఓ సెల్ఫీ పోస్ట్ చేశారు. ఈ సెల్ఫీ కింద ఆమె రాసిన క్యాప్షన్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. "సర్జరీ తర్వాత నా క్యూటీస్‌తో డిన్నర్‌కు వెళ్లాను" అని రాసుకొచ్చారు. దీంతో అభిమానులంతా ఒక్కసారిగా ఆలోచనలో పడ్డారు. అసలు ఆమెకు ఏం సర్జరీ జరిగింది? ఆమె ఆరోగ్యానికి ఏమైంది అని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఆమె ముంబైలో చికిత్స తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరి దీని గురించి రేణు దేశాయ్ ఏమైనా స్పందిస్తారా? లేదా అనేది చూడాలి. ఈ ఫొటోలో ఆద్య క్రీమ్ రంగు దుస్తుల్లో, రేణు నలుపు-నీలం చెక్స్ షర్ట్‌లో కనిపించారు. పవన్ కళ్యాణ్ - రేణు దేశాయ్ 2009లో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఆద్య, అకీరా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ తర్వాత 2012లో వ్యక్తిగత కారణాల చేత విడాకులు తీసుకున్నారు. విడాకుల తర్వాత కొంతకాలం సినిమాలకు దూరమైనా రేణు దేశాయ్.. తల్లి పాత్రను పోషిస్తూ తన పూర్తి సమయాన్ని పిల్లకే కేటాయించారు. రీసెంట్ గా రవితేజ నటించిన 'టైగర్ నాగేశ్వర్ రావు' సినిమాతో మళ్ళీ రీ ఎంట్రీ ఇచ్చారు. హేమలత లవణం అనే పాత్రలో కనిపించారు. కానీ ఈ సినిమా ఫ్లాప్ అవడంతో మళ్ళీ ఆమె సినిమాలపై పెద్ద ఆసక్తి చూపడం లేదు. సినిమాల్లో కనిపించకపోయినా అప్పుడప్పుడు టీవీ షోలలో కనిపిస్తూ సందడి చేస్తుంటారు.

## సిద్ధాంత్- త్రిప్తి రొమాన్స్



### 'ధడక్ 2' ట్రైలర్

సిద్ధాంత్ చతుర్వేది, యానిమల్ బ్యూటీ త్రిప్తి జంటగా నటించిన రొమాంటిక్ ఎంటర్ టైనర్ 'ధడక్ 2' ట్రైలర్ విడుదలైంది. ప్రేమ, భావోద్వేగ సన్నివేశాలతో ట్రైలర్ సాగింది. ఇందులో సిద్ధాంత్ చతుర్వేది, త్రిప్తి మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. కాలేజీ విద్యార్థులుగా ఏర్పడిన వీరి పరిచయం ప్రేమగా మారడం, ఆ తర్వాత కుల వివక్ష కారణంగా వీరు ఎలాంటి సవాళ్ళను ఎదుర్కొన్నారు? అనే అంశాలను ట్రైలర్ లో చూపించారు. ట్రైలర్ నిండా భావోద్వేగ సన్నివేశాలు, ప్రేమ కోసం పోరాటం, కుటుంబాలను ఎదిరించడం, చివరికి ప్రాణాలను పణంగా పెట్టడం వంటివి ప్రేక్షకులను కదిలించేలా ఉన్నాయి. 2018 లో వచ్చిన తమిళ సినిమా 'పారియేరుమ్ పెరుమాళ్' రీమేక్ గా ఈ చిత్రాన్ని రూపొందించారు. 'ధడక్' లో జాన్వీ- ఇషాన్ కట్టర్ జంటగా కనిపించగా.. 'ధడక్ 2' లో సిద్ధాంత్ చతుర్వేది, త్రిప్తి జంటగా నటించారు. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై కరణ్ జోహార్ తదితరులు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. షాజియా ఇక్బాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 1న థియేటర్స్ లో విడుదల కానుంది.



## వామ్మో పెళ్లా..! నా వల్ల కాదంటున్న శృతి హాసన్

''పెళ్లంటేనే భయమేస్తోంది'' అంటూ కోలీవుడ్ భామ శృతి హాసన్ కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇటీవలే తన లేటెస్ట్ మూవీ 'కూలీ' ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతి పెళ్లి పై తన అభిప్రాయాన్ని తెలియజేసింది. "నాకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు కోసం జీవితమంతా కష్టపడ్డాను! ఇప్పుడు ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడుపెట్టాలనే ఆలోచనే భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ వ్యవస్థను నేను గౌరవిస్తాను. కానీ ఆ బంధాన్ని ధ్రువీకరించాడానికి ఒక చట్టపరమైన కాగితం అవసరంలేదని నా అభిప్రాయం! నా జీవితంలో ఒకానొక సమయంలో నేను వివాహ బంధానికి చాలా దగ్గరగా వెళ్ళాను. కానీ, అది ముడిపడలేదు. అయినా పెళ్లి అనేది ఇద్దరి వ్యక్తులకు సంబంధించినది విషయం కాదు, అది జీవితకాలపు బాధ్యత అంటూ పెళ్లి పై తన అభిప్రాయమని'' తెలిపింది శృతి. ఇదిలా ఉంటే 'కూలీ' చిత్రం ఆగస్టు 14న థియేటర్స్ లో విడుదల కానుంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సూపర్ స్టార్ రజినీ హీరోగా నటించగా.. అమీర్ ఖాన్, నాగార్జున, శృతి హాసన్ వంటి స్టార్ కాస్ట్ కీలక పాత్రలు పోషించారు. 'జైలర్' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత రజినీ నుంచి వస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే మూవీ నుంచి ప్రమోషనల్ కంటెంట్, సాంగ్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. అంతేకాదు ఈ సినిమా స్పెషల్ సాంగ్ లో టాలీవుడ్ బుట్టబొమ్మ పూజ హెగ్డే రజినీ సరసన స్టెప్పులేయనుంది. గతంలో 'జిల్ జిల్ జిగేలురాణి', "లైఫ్ అంటే మినిమమ్ ఇట్టా ఉండాలా" వంటి స్పెషల్ సాంగ్స్ చేసింది పూజ.





## గ్రీన్ శారీలో ఫిదా చేస్తున్న శిల్పా..

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శిల్పా శెట్టి గ్రీన్ శారీలో గ్లామరస్ ఫొటో షూట్ షేర్ చేసింది. 50 ఏళ్ల వయసులోనూ శిల్పా ఫిట్ నెస్, గ్లామర్ నెటిజన్ల చూపు తిప్పేస్తుంది. ఈ పిక్స్ పై మీరు ఓ లుక్కేయండి. నటి శిల్పా తరచు సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫ్యాషన్ లుక్స్ లో దర్శనమిస్తూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తుంది. తాజాగా గ్రీన్ శారీలో శిల్పా స్టన్నింగ్ ఫోజులు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు వావ్, స్టన్నింగ్, బ్యూటిఫుల్ అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సినిమాలతో పాటు "సూపర్ డాన్సర్", "ఇండియా గాట్ టాలెంట్" వంటి టీవీ షోలకు జడ్జ్‌గా వ్యవహరించింది. అంతర్జాతీయ షో 'బిగ్ బ్రదర్' టైటిల్ విజేతగా వరల్డ్ వైడ్ క్రేజ్ దక్కించుకున్న బ్యూటీ. 50 ఏళ్ల వయసులోనూ నాజూకు అందాలతో గ్లామర్ డోస్ పెంచుతోంది ఈ బ్యూటీ. శిల్పా నటి, ఫ్యాషన్ ఐకాన్ మాత్రమే కాదు.. మంచి క్లాసికల్ భరతనాట్యం నర్తకి కూడా.

# బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రికి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు

**రూ. 15 లక్షల ప్రైజ్ మనీ - సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ ఘనత**




**బెల్లంపల్లి, జూలై 11 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఆసుపత్రి అవార్డుకి ఎంపికయింది. కాయకల్ప ప్రోగ్రాంలో ఉత్తమ వైద్య సేవలు అందించిన ఆస్పత్రి రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించింది. బెల్లంపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రవికుమార్ పర్యవేక్షణలో వంద పడకల ఆసుపత్రిలో పారిశుద్ధం, పర్యావరణ వైద్య సేవలు, ఇన్ఫెక్షన్ నియంత్రణ ఇత్యాది సేవలు ఎంతగానో మెరుగయ్యాయి. పరిశుభ్రత, వైద్య సేవలు మెరుగుదల, రోగులకు సేవలందించడంలో ఆస్పత్రి ముందంజలో ఉంది. వంద పడకల ఆసుపత్రిలో తగినంత సిబ్బంది, వైద్యులు లేనప్పటికీ ఉన్న వైద్య సిబ్బంది, వైద్యులతో ఆసుపత్రిని వైద్య సేవా రంగంలో ఎంతో పురోగతిలో నిలబెట్టారు. ఇటీవల కాయకల్ప రాష్ట్ర స్థాయి బృందం ఆస్పత్రిని సందర్శించి వైద్యసేవలను పరిశీలించారు. అన్ని రంగాల్లో ఆసుపత్రి విభాగాలు సేవారంగంలో ఫలప్రదంలో ఉన్నాయి. వైద్యులు, వైద్య సిబ్బంది మొత్తంగా ఆసుపత్రి యంత్రాంగం ఆరోగ్య సేవలో చిత్తశుద్ధితో పనిచేశారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించారు. కార్పొరేట్ హాస్పిటల్ కి దీటుగా బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిని సేవారంగంలో కఠోర దీక్షతో వైద్య సిబ్బంది ముందు వరుసలో నిలబడ్డారు. పరిశుభ్రత వ్యాధుల నియంత్రణ, పీర్ సమీక్ష సంస్కృతిని పెంచడం, పరిశుభ్రత విషయంలో ప్రామాణికత ప్రోటో కాల్ ను వైద్య సిబ్బంది పాటించి ఆదర్శంగా నిలిచారు. అత్యుత్తమైన సేవలకి గాను 2024 ఆర్థిక సంవత్సరానికి ఉత్తమ అవార్డు కోసం ఆసుపత్రి సేవారంగంలో రాష్ట్రస్థాయిలో పోటీ పడింది. ఉత్తమ బెస్ట్ ఆస్పత్రి అవార్డుకి బెల్లంపల్లి ఆసుపత్రి ఎంపికయింది. రాష్ట్ర స్థాయిలో కాయకల్ప అవార్డుకు ఎంపికైన ఆసుపత్రికి రూ. పదిహేను లక్షల ప్రైజ్ మనీ అవార్డు ఇవ్వనున్నారు. రాష్ట్ర ఉత్తమ బెస్ట్ ఆసుపత్రి అవార్డును గెలుచుకున్న బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రికి ప్రైజ్ మనీ రూ.15 లక్షలతో మరిన్ని వైద్య సేవలు, ఇతర అభివృద్ధి పనులకు ఉపయోగపడనున్నాయి. 2015 నుంచి కాయకల్ప ఉత్తమ అవార్డు పథకం జిల్లా ఆసుపత్రి నుండి చేపట్టారు. పిహెచ్సి స్థాయికి 2016లో విస్తరించింది. 2017 నాటికి అన్ని పట్టణ ఆరోగ్య జిల్లా కేంద్రాలకు అవార్డులు వర్తింపజేశారు. అందులో భాగంగానే కాయకల్ప అవార్డు పోటీలు రాష్ట్రస్థాయిలో చేపట్టారు. స్వచ్ఛభారత్ మిషన్ పొడిగింపు కాయకల్ప అవార్డు పథకం వల్ల వైద్య ఆరోగ్య రంగంలో పోటీ పనితీరు పెరిగింది. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2015లో కాయకల్ప అవార్డును ప్రవేశపెట్టింది. కాయకల్ప అవార్డు పోటీలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు పాల్గొన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి శ్రేణిలో బెల్లంపల్లి ఆసుపత్రి కాయకల్ప అవార్డును సొంతం చేసుకునీ బెల్లంపల్లి ప్రతిష్టను రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు.

### అవార్డు రావడం ఆనందంగా ఉంది

**డాక్టర్ రవి కుమార్, సూపరింటెండెంట్ బెల్లంపల్లి**

రాష్ట్ర స్థాయి కాయకల్ప మొదటి శ్రేణి అవార్డు, రూ.15 లక్షల ప్రైజ్ మనీ సాధించడం సంతోషంగా ఉంది. ఈ అవార్డు కోసం ఆస్పత్రిలోని అన్ని విభాగాలు సమన్వయంతో చేసిన కృషి ఫలితం అవార్డు. ఇది అందరి విజయం. రాష్ట్రస్థాయి మొదటి శ్రేణి కాయకల్ప అవార్డుకు ఎంపికలో అన్ని స్థాయిల్లో జరిగిన ప్రోగ్రాంలో బెల్లంపల్లి ఆసుపత్రి వైద్య సిబ్బంది విశేషమైన కృషితో విజయ పతంలో నిలిచింది. కాయకల్ప ప్రోగ్రాం లో భాగంగా మన ఏరియా హాస్పిటల్ రూ.15 లక్షల మొదటి బహుమతి రావడం జరిగింది. ఇది రాష్ట్రస్థాయిలోనే మొట్టమొదటి స్థానంలో బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్ నిలవడం గర్వంగా ఉంది. 2024 - 25కు సంబంధించి ఈ కాయకల్ప అవార్డు సాధించాం.ఇందుకు కృషి చేసిన ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహకారంతో ముందుముందు ఇలానే ముందుకెళ్తూ.. మరెన్నో అవార్డులు సాధించుకోవాలి.



## డాక్టర్ నవనీత్ సాగర్ రెడ్డి మృతితో నిర్మల్‌లో విషాదం

**కోవిడ్ కట్టడిలో కీలక పాత్ర పోషించిన సాగర్ రెడ్డి**

**అప్పట్లోనే గుర్తించిన కేంద్ర ప్రభుత్వం**

**నిర్మల్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ప్రముఖ పల్మనాలజిస్టు, హైదరాబాద్ చెస్ట్ హాస్పిటల్ సీనియర్ సూపరింటెండెంట్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన వైద్యులు డాక్టర్ నవనీత్ సాగర్ రెడ్డి మృతి చెందడంతో నిర్మల్ జిల్లాలో విషాదం నెలకొంది. హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఆయన స్వస్థలం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం బన్సపల్లి. డాక్టర్ నవనీత్ సాగర్ రెడ్డి వృత్తిరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. దేశవ్యాప్తంగా కోవిడ్ విజృంభించిన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించింది. కోవిడ్ విపత్తుల జాతీయ మండలిలో ఆయనను కీలక సభ్యునిగా నియమించారు. కోవిడ్ వ్యాక్సిన్ సహా వ్యాధి కట్టడి కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆయన ఆధ్వర్యంలో దిశా నిర్దేశం జరిగింది. ఆయన మృతితో వైద్యరంగం ఒక గొప్ప వైద్యుడిని కోల్పోయిందని పలువురు సంతాపం ప్రకటించారు.

## ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**



**కాగజ్‌నగర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలం ఎన్జీవోస్ కాలనీ గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అరులైన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ దశలను రికార్డులలో నమోదు చేయాలని, తదనగుణంగా సంబంధిత లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం, ప్రధానమంత్రి శ్రీ నిధుల ద్వారా నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రయాణికుల భద్రతే మా బాధ్యత

**బోథ్ సీఐ వెంకటేశ్వర్లు**

**బోథ్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ఆటో ప్రయాణికుల భద్రతే మా బాధ్యత అని బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్‌లు పేర్కొన్నారు. శుక్రవారం బోథ్ పట్టణంలోని ఆటోలన్నింటికి క్యూఆర్ కోడ్ కలిగిన సేఫ్టీ స్టిక్కర్లను అందించారు. ఆటో డ్రైవర్లు విధిగా స్టిక్కర్స్ కలిగి ఉండాలని సూచించారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు స్టిక్కర్‌పై గల క్యూఆర్ కోడ్ నంబర్ ను గుర్తించుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో డయాల్ 100కు కాల్ చేయాలని సూచించారు.

## రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను తనిఖీ చేసిన జడ్జి

**బెల్లంపల్లి, జూలై 11 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండల శివారులోని తాళ్ల గురజాల రెసిడెన్షియల్ బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ముఖేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. తరగతిగదులు, వసతి గృహం గదుల్లో ఫ్యాన్లు లేక ఇబ్బంది పడుతున్నట్లు విద్యార్థులు జడ్జి దృష్టికి తీసుకొచ్చారు.



## సమావేశ స్థలాన్ని పరిశీలించిన ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు

**ఆసిఫాబాద్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రేమల గార్డెన్‌లో రేపు జరిగే స్థానిక ఎన్నికల సమావేశ స్థలాన్ని ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొక్కిర్యాల విశ్వ ప్రసాద్ రావు, టీపీసీసీ అబ్జర్వర్ అచ్యుత్ రమేష్ బాబు మరియు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మరియు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు చరణ్ దీపక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు హాజరయ్యారు.





## అటవీ అభివృద్ధికి కృషి చేయాలి

**ఆసిఫాబాద్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ఇటీవల ఫారెస్ట్ డివిజినల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దేవదాస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ సంపద పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వన్య ప్రాణుల సంరక్షణ,అటవీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఆసిఫాబాద్ జిల్లా పురోగతికి కలిసి కట్టుగా పని చేయలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఎఫ్డిఓకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ జగదీష్ పాల్గొన్నారు.

## ఆషాఢం.. గోరింట సుంబురం



**ఆసిఫాబాద్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ పట్టణ పద్మశాలి మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో గోరింటాకు వేడుకలను నిర్వహిస్తున్నట్లు మహిళలు తెలిపారు. ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి మహిళ సేవా సంఘం అధ్యక్షురాలు జంజరాల పుష్పలత, కార్యదర్శి చెన్నూరు సునీత, గౌరవా ధ్యక్షురాలు జయ, కోశాధికారి అనుమాండ్ల క్రాంతి కుమారి, ప్రచార కార్యదర్శి గుజ్జ రేవతి, ఇరుకుల్ల పుష్పలత, అనుమాండ్ల సుజాత, లహరి, రోషిని, శోభా, రక్షిత, ఉమా, రజిని, రమ, అనసూర్య, విజయ పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



**రెబ్బెన, జూలై 11 (ప్రభాత సమాచారం)**

రెబ్బన మండలం ఇందిరానగర్ గ్రామంలో దివ్యాంగురాలు దుర్గం సుగుణ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న కనకదుర్గ దేవి, స్వయంభూ మహంకాళీ దేవస్థాన ప్రధాన అర్చకులు దేవర వినోద్ స్వామి అంతక్రియల నిమిత్తం ఐదువేల రూపాయల నగదు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. దీనితో పాటు వారికి కావలసిన నిత్యవసర సరుకులు, భోజన వసతిని కల్పించి ఆపదలో ఉన్న వారి కి ఆపన్నా హస్తం అందించాడు. కార్యక్రమం లో దేవస్థాన అధ్యక్షుడు మోడెమ్ తిరుపతి గౌడ్, దుర్గం తిరుపతి గ్రామస్తులు ఉన్నారు.

# వేధిస్తున్నాడు.. న్యాయం చేయండి !

### పూజారిపై మహిళా కమిషన్‌కు మహిళా ఫిర్యాదు

**బెల్లంపల్లి, జూలై 11 (ప్రభాత సమాచారం)**

తనను వేధిస్తున్నాడంటూ బాధితురాలు గుండ భీమక్క ఇప్పటికే పూజారిపై రాష్ట్ర దేవదాయ శాఖ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై ఆమె మహిళా కమిషన్ కూడా కలిసి ఫిర్యాదు చేయడంతో పూజారి వివాదం మరింత రచ్చ రచ్చ అవుతున్నది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శ్రీ రాజ రాజేశ్వర దేవాలయంలో దీర్ఘకాలంగా ఇక్కడే పూజారిగా రాంబట్ల వేణుగోపాల శర్మ పనిచేస్తున్నారు. కాసిపేట మండలం బుగ్గ గూడెం గ్రామానికి చెందిన గుండ భీమక్క బుగ్గదేవాలయంలో కొంతకాల నుంచి కొబ్బరికాయలు విక్రయిస్తున్నారు. తనపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని, గుడి ప్రాంతానికి రావద్దనీ మరీ బెదిరింపులకు పాల్పడుతున్నాడని భీమక్క ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా బుగ్గ దేవాలయానికి మొక్కలు చెల్లించుకోవడానికి వచ్చే మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని అర్చకుని వ్యవహారాన్ని భీమక్క వెలుగులోకి తీసుకొచ్చారు. తన భర్త గణపతితో కలిసి భీమక్క దేవదాయశాఖ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అంతటితో ఆగకుండా మహిళా కమిషన్ కూడా ఆమె సంప్రదించారు. దీంతో పూజారి వేణుగోపాల్ శర్మ వ్యవహారం రోజురోజుకీ వివాదాస్పదంగా మారు మారుతోంది. గతంలో కూడా బుగ్గ పూజారి వేణుగోపాల్ పై పలు అనైతికమైన ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే భీమక్కపై పూజారి వేధింపులు, దేవదాయ శాఖ, మహిళా కమిషన్ల దృష్టికి వెళ్లడం బెల్లంపల్లిలో హాట్ టాపిక్‌గా మారింది. పూజారి వేణుగోపాల శర్మ నుంచి కాపాడాలని ఆమె మహిళా కమిషన్ వేడుకుంది. అంతే కాకుండా తనకు ప్రాణహాని ఉందని కూడా మొరపెట్టుకుంది. ఈ విషయంలో అటు దేవాదాయశాఖ, మహిళా కమిషన్ జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని, బాధితురాలు భీమక్క మహిళా కమిషన్ కి మొరపెట్టుకుంది.



## తాండూర్ సీఐగా దేవయ్య బాధ్యతలు స్వీకరణ



**తాండూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

తాండూర్ సర్కిల్ నూతన సీఐగా ఎన్ దేవయ్య శుక్రవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. బెల్లంపల్లి వన్ టౌన్ సీఐగా పనిచేసిన దేవయ్య తాండూర్‌కు బదిలీపై వచ్చారు. సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన దేవయ్యకు తాండూర్, మాదారం ఎస్సైలు డీ కిరణ్ కుమార్, సౌజన్య, పోలీసులు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ మీడియాతో మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. సర్కిల్ పరిధిలోని తాండూర్, మాదారం, భీమిని, కన్నెపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలు సహక రించాలని కోరారు. ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే తనను నేరుగా సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

## మాంగి గ్రామంలో పులి సంచారం

**భీంపూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

భీంపూర్ మండల సమీపంలోని మహారాష్ట్ర ఘటంజీ తాలూకా, మంగి గ్రామంలోని ఓపొలంలో పెద్ద పులి కనిపించడం స్థానికులను ఆందోళనకు గురిచే సింది. రైతు ఓంకార్ తన పొలంలో పనిచేస్తుండగా పులి తన పక్క నుంచి వెళ్లడంతో భయాందోళనకు గుర య్యారు. వెంటనే ఆ షాక్ నుండి తేరుకొని తన సెల్ ఫోన్ లో ఆ దృశ్యాలను రికార్డ్ చేసి అటవీ అధికారులకు విష యాన్ని నివేదించాడు. తిప్పేశ్వర్ వన్యప్రాణుల అభయా రణ్యం మంగికి సమీపంలో ఉంది. సమాచారం తెలుసుకున్న మహారాష్ట్ర అటవీశాఖ అధికారులు పంట చేలకు ఒంటరిగా వెళ్లవద్దని సూచిస్తున్నారు. మహారాష్ట్ర తిప్పేశ్వర్ భీంపూర్ వైపు పులులు వస్తుపోతూ ఉంటాయి.





## అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

**ఇచ్చోడ, జూలై 11 (ప్రభాత సమాచారం)**

మండలం కోకస్‌మన్నూర్ గ్రామానికి చెందిన కామ్రే గణేష్ అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామ్రే గణేష్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తూ ఉండేవాడని, గత రెండు రోజుల క్రితం గ్రామంలోని గ్రామపంచాయతీ ఎదుట ఆటోలు నిలిపి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా జాడ కనిపించలేదు. మృతుని తల్లి శుక్రవారం ఉదయం గ్రామంలోని పాత ఇంట్లోకి వెల్లి చూడగా ఇంట్లో కొడుకు శవమై కనిపించాడు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## పురుగుల మందు తాగి బాలిక ఆత్మహత్య

**ఇంద్రవెల్లి, జూలై 11 (ప్రభాత సమాచారం)**

కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘట న ఇంద్రవెల్లి మండలంలోని హర్కాపూర్ కొలం గూడ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సాయన్న తెలిపిన వివరాల ప్రకారం కోలం గూడ గ్రామానికి చెందిన అత్రం హర్షిత (16) కొన్ని రోజుల నుండి కడుపు నొప్పితో బాధ పడుతుంది. చాలా సార్లు నాటు వైద్యం చేయించిన తగ్గకపోవడంతో శుక్రవారం తెల్లవా రుజామున ఇంట్లో పురుగుల మందు తాగి వంతులు చేయడని గమనించినా తల్లి వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి రిమ్స్ ఆసుపత్రి కి తీసుకొని వెళ్లగా అప్పటికే మృతి చెందిందని డాక్టర్లు నిర్ధారించారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## బుద్ధుడి బోధనలు ఆచరించాలి

**వాంకిడి, జూలై 11 (ప్రభాత సమాచారం)**

బుద్ధుడి బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ పరందాములు అన్నారు. మండల కేంద్రంలోని జైత్వాన్ బుద్ధవిహార్‌లో బుద్ధ అండ్ ధమ్మ గ్రంథ పఠన కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్ వారిచే నిర్వహించిన బుద్ధుడితో నా ప్రయాణం నాటిక ఆకట్టుకుంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి వీక్షించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఏర్పాట్లు చేశారు. బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ పరందాములు మాట్లాడుతూ బుద్ధుడి బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులను ఆయన అభినందించారు.

## వీడీసీ ఆధ్వర్యంలో రోడ్డు వెడల్పు

**మామడ, జూలై 11 (ప్రభాత సమాచారం)**

మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో రోడ్డు వెడల్పు చేయడం జరిగింది. కొరటికల్ నుండి నిర్మల్ వెళ్లే రోడ్డు వెడల్పు లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడిందని గ్రామస్థులు పదే పదే చెప్పడంతో చర్యలు తీసుకోవడం జరిగింద్నారు.



## ట్రాక్టర్ బోల్తా.. ఒకరు మృతి

**కడెం, జూలై 11 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అల్లంపల్లి గ్రామంలో శుక్రవారం ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. అల్లంపల్లి గ్రామానికి చెందిన పేల్యారావ్ సింగ్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో కేజీవీల్ నడుపుతున్న సమయంలో ట్రాక్టర్ అదుపు తప్పింది. కేజీవీల్స్ బురదలో మునిగి బోల్తాపడి కింద చిక్కుకుని పేల్యారావ్ సింగ్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. దీంతో స్థానికులు మృతదేహాన్ని బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. పేల్యారావ్‌సింగ్‌కు భార్య, ముగ్గురు కూతుర్లు, ఇద్దరు కుమారులున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**మంచిర్యాల, జూలై 11 (ప్రభాత సమాచారం)**
13వ తేదీన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యటించనున్నందున అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామంలో నిర్వహించనున్న కార్యక్రమాల సంబంధిత ఏర్పాట్లను డి.సి.పి. ఎ. భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగరావు, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, హాజీపూర్ మండల తహశిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్పాండే లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటించనున్నారని, అధికారులు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ శంఖుస్థాపన చేసి ప్రజలతో మాట్లాడతారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు

# స్వయం ఉపాధి శిక్షణ

### మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం

**మంచిర్యాల, జూలై 11 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ వారి ద్వారా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఉచితంగా అందించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ఎకౌంట్స్ అసిస్టెంట్ (ట్యాలీ)లో బి.కామ్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మూడున్నర నెలలు, గ్రాఫిక్ డిజైనింగ్ / డి.టి.పి.లో, కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్లో ఇంటర్మీడియట్ ఉ త్తీర్ణులైన వారికి మూడున్నర నెలలు, ఆటో మొబైల్ - 2, 3 వీలర్ సర్వీసింగ్ 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి మూడున్నర నెలలు, ఎలక్ట్రిషియన్ (డొమెస్టిక్)లో 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి 4 నెలలు, సోలార్ సిస్టమ్ ఇన్స్టలేషన్ సర్వీస్ లో ఐ.టి.ఐ./ఇంటర్ ఉత్తీర్ణులైన వారికి 4 నెలలు, ఎలక్ట్రిషియన్ (డొమెస్టిక్) %ఽ% సోలార్ సిస్టమ్ ఇన్స్టలేషన్-సర్వీస్ లో ఐ.టి.ఐ./ డిప్లొమా ఉత్తీర్ణులైన వారికి 6 నెలలు, కంప్యూటర్ హార్డ్వేర్, సెల్ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, సి.సి. టివి టెక్నీషియన్ లో 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి 6 నెలలు, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జరోజి, క్విల్ట్స్, బ్యాగ్స్ మేకింగ్ లో 8వ తరగతి ఉ ఉత్తీర్ణులైన వారికి 6 నెలలు, బేసిక్/అడ్వాన్స్ బ్యూటీషియన్ లో 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి 2/3 నెలలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9133908000, 913 3908222, 9133908111 లలో సంప్రదించవచ్చని, జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ వారి ద్వారా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని గ్రామీణ పేద నిరుద్యోగ యువతకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇటువంటి మంచి అవవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు.

# కడెం ప్రాజెక్టుకు తగ్గిన వరద ప్రవాహం.. గేటు మూసివేత

**కడెం, జూలై 11 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టుకు వరద నీటి రాక కొనసాగుతుంది. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు (7.603టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 693.500 అడుగులు (4.699టీఎంసీల) వద్ద ఉంది. గురువారం రాత్రి భారీగా వరద వచ్చి చేరడంతో అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గేటు నంబర్ 9 ఎత్తి 4,346 క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేశారు. శుక్రవారం ఉదయం వరకు ఇన్ఫ్లో 1,581 తగ్గడంతో వరదగేటును మూసినట్లు ఈఈ విఠల్ తెలిపారు. నిరంతరాయంగా కురుస్తున్న



వర్షాల వల్ల ప్రాజెక్టులోకి మరింత ఇన్ఫ్లో పెరిగే అవకాశం ఉన్నందున వరదగేట్లను ఎత్తే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# అంగన్వాడీల సేవలు వెలకట్టలేనివి



**తాండూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**
గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ టీచర్లుగా, ఆయాలుగా, పలు ఉద్యోగులుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన వారి సేవలు వెలకట్టలేమని జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్ అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన అంగన్వాడీలకు శుక్రవారం మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధారం-9 అంగన్వాడీ టీచర్ అనసూర్య, కిష్టంపేట-2, కిష్టంపేట-4, బోయపల్లి, తాండూర్ ఐబీ అంగన్వాడీ కేంద్రాల ఆయాలు తార, లక్ష్మి, శంకరమ్మ, చిన్నక్కను రవూఫ్ ఖాన్, బెల్లంపల్లి సీడీపీవో స్వరూపారాణి,

**జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్**

అధికారులు, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తొలి పాఠశాల అంగన్వాడీ కేంద్రమే అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్య అభ్యసించిన తనతో పాటు ఎంతోమంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. ఐసీడీఎస్ ద్వారా అందుతున్న సేవలను బాధ్యతగా నిర్వహిస్తూ ప్రజల్లో అంగన్వాడీలు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎఎస్ సూపర్వైజర్ కర్ర రమాదేవి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌పై బురదజల్లే

# ప్రయత్నం మానుకోవాలి

**లక్షెట్టిపేట, జూలై 11 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఇందిరమ్మ ఇండ్ల విషయంలో లంచం అడుగుతున్నట్లు బురదజల్లే ప్రయత్నం చేస్తే గట్టిగా బుద్ధి చెబుతామని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ఐబీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఓ వ్యక్తి కుట్ర పూరితంగా వీడియోలు తీసి వాటిని విలేకరులకు, సోషల్ మీడియాలో వచ్చేలా ప్రోత్సహించాడన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా బలరావు పేట్ మాజీ సర్పంచ్ కందుల మోహన్ పై అసత్య ఆరోపణలతో వీడియోలు తీయించి విలేకరులకు పంపినట్లు తెలిసిందన్నారు. వేల్పుల భీమక్కకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు రాలేని పరిస్థితి ఉంటే మానవతా దృక్పథంతో ప్రొసీడింగ్స్ ఇప్పించే ప్రయత్నం చేసినట్లు వివరించారు. తప్పుడు వీడియోలు చిత్రీకరించి కాంగ్రెస్ పార్టీని అభాసుపాలు చేస్తే సహించేది లేదన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు ఆధ్వర్యంలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మవద్దని కోరారు. విలేకరుల ముసుగులో కొందరు కాంగ్రెస్ పార్టీని బద్నామ్ చేయండి సరి కాదన్నారు. అంతేకాకుండా మీడియా కూడా బాధితుల నుంచి స్పష్టత తీసుకున్న తర్వాతనే కథనాలు రాయాలని తొందరపాటు పనికి రాదనీ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పలువురు నాయకులు మాట్లాడుతూ బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## నేడు బాసరకు మంత్రి

# కొండా సురేఖ రాక

**ముథోల్, జూలై 11 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ రక్షణ శాఖ మంత్రి కొండా సురేఖ నిర్మల్ జిల్లాలో పర్యటించినట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన మంత్రి పదకొండు గంటలకు బాసర చేరుకుంటారన్నారు. బాసరలో త్రిబుల్ ఐటీ సందర్శించిన అనంతరం అమ్మవారిని దర్శించుకుని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారని కలెక్టర్ వివరించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను ఆమె పరిశీలించి అధికారులకు సూచనలు సలహాలు అందించారు. సాయంత్రం ఐదు గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్తారని ఆమె తెలిపారు

# జామిడిలో పర్యావరణ పరిరక్షణకు ఇంటింటికీ మొక్కల పంపిణీ

**తాంసి, జూలై 11 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా తాంసి మండలం జామిడీ గ్రామంలో ఇంటింటికీ మొక్కల పంపిణీ నిర్వహించారు. ఎంపీడీవో మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాల్సిన బాధ్యతను తీసుకోవాలని సూచించారు. మానవాళికి, జీవరాశికి ప్రాణ వాయువు ఇచ్చే చెట్లు, పక్షులకు ఆశ్రయమిచ్చే వృక్షాలు కలిగిన చెట్ల విలువను గుర్తించాలని కోరారు. ప్రతి ఇంటికి ఐదు మొక్కలను అందించాలని అధికారులను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కల పంపిణీ చేపడుతున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించి ఫ్రైడే లో భాగంగా నీటిని నిల్వ ఉండకుండా గ్రామస్థులకు అవగాహన కల్పించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. పంచాయతీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి, మొక్కలు అందజేసి వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు.





## పార్టీ కోసం కష్టపడి
# పని చేస్తే పదవులు వస్తాయి

### రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ యాదవ్





**నిర్మల్, జూలై 11 (ప్రభాత సమాచారం)**
ఏ పార్టీలోనైనా కష్టపడి పనిచేసే వ్యక్తులకు పార్టీ పదవులు తప్పకుండా వస్తాయని తామంతా ఈ స్థాయిలో ఉండడానికి కార్యకర్తలే ప్రధాన కారణమని పార్లమెంట్ ఉమ్మడి అదిలాబాద్ ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ యాదవ్ అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని మయూరి హోటల్‌లో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతల్లో కాంగ్రెస్ పార్టీ ఏడాదిన్నర పాలనలో ప్రజలకు ఆరు గ్యారంటీలను హామీలు ఇచ్చి అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు పదవులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పార్టీలో సీనియర్ జూనియర్లో తేడా లేదని కష్టపడి పని చేస్తే వారికి అవకాశం దక్కుతుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఇంద్రకరణ్ రెడ్డి ఎమ్మెల్సీ దండేవిటల్ ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ ముధోల్ మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్ జి విట్టల్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ అర్జుమత్ అలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి..**
నిర్మల్‌లో శుక్రవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగిరేలా చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పటేల్ పిలుపునిచ్చారు.

**రాజ్యసభ సభ్యుడుకి సన్మానం..**
అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జిగా నియమితులైన రాజ్యసభ సభ్యులు మందాడి అనిల్ యాదవ్ గారిని నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదవ సంఘం నాయకులు శ్రీకాంత్ యాదవ్ ఘనంగా సన్మానం చేశారు.



# స్కూటీలో మంటలు

### వాహనదారుడికి తప్పిన ప్రమాదం

**దహెగాం, జూలై 11 (ప్రభాత సమాచారం)**
దహెగాం మండలం లగ్గామ గ్రామ సమీపంలో శుక్రవారం ఒడ్డుగుడా గ్రామానికి చెందిన వ్యక్తి తన స్కూటీపై ప్రయాణిస్తున్న సమయంలో, అకస్మాత్తుగా స్కూటీ నుంచి మంటలు చెలరేగాయి. ఈ పరిస్థితిని గమనించిన అతను ఎంతో చాకచక్యంగా స్పందించి వెంటనే వాహనాన్ని ఆపి, దూరంగా వెళ్లిపోయాడు. దీంతో ప్రమాదం తప్పింది. స్కూటీ పూర్తిగా దగ్ధమయినప్పటికీ, వ్యక్తి సురక్షితంగా బయటపడ్డాడు.

## షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

**బెల్లంపల్లి, జూలై 11 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీలో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. బాధిత కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగా వాషింగ్ మిషన్ నుంచి మంటలు వచ్చాయి. అది పూర్తిగా కాలిపోగా ఇంట్లోని మిగతా వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి. రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా వారు వచ్చి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

# పూర్తి స్థాయి నీటి మట్టానికి మత్తడి వాగు

**తాంసి, జూలై 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని వడ్డాడి వద్ద నిర్మించిన మత్తడి వాగు ప్రాజెక్టు భారీ వర్షాల కారణంగా తిరిగి జలకళ సంతరించుకుంది. ఎండాకాలంలో పూర్తిగా ఎండిపోయిన ప్రాజెక్టులో ఇటీవల కురుస్తున్న వర్షాల ప్రభావంతో వరద నీరు చేరి ప్రాజెక్టు వద్ద మరో సారి రమణీయమైన వాతావరణం నెలకొంది. ప్రాజెక్టు అధికారిక సమాచారం ప్రకారం, పూర్తి స్థాయి నీటిమట్టం 277.50 మీటర్లకు గాను, ప్రస్తుతం 276.20 మీటర్లకు చేరుకుందని ప్రాజెక్ట్ అధికారి హరీష్ కుమార్ తెలిపారు. ఈ ప్రాజెక్టు యొక్క నీటి సామర్థ్యం మొత్తం 0.571 టీఎంసీలకు ప్రస్తుతం 0.320 టీఎంసీలు నీరు నిల్వ ఉందని వెల్లడించారు.



గత 24 గంటల్లోనే 860 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి ప్రవహించిందని, ప్రస్తుతం 80 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. నీటి లభ్యత వల్ల తాంసి మండలంలోని వడ్డాడి, హస్నాపూర్,జామిడి, బండల్ నాగపూర్ వంటి గ్రామాలకు సాగునీరు అందే అవకాశం ఉందని వెల్లడించారు.

# నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, జూలై 11 (ప్రభాత సమాచారం)**
ఇల్లు లేని నిరుపేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇల్లు అందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీరామ్ కాలనీలో ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను ఎమ్మెల్యే అందజేశారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు నియోజకవర్గంలో దాదాపు 4,800 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా ఎవరైతే పేద వాళ్ళు ఉన్నారో వారికి పథకాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధ్యమైనంత తొందరగా మంజూరైన ఇళ్లను పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధోని జ్యోతి, జోగు రవి, ప్రశాంత్ ఉన్నారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం
# భోజనం అందించాలి

**బెజ్జూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జీసీడీఓ శకుంతల వార్డెన్ శ్రీనివాస్‌కు సూచించారు. బెజ్జూర్ మండలం లోని కుంటల మాలపల్లి,బెజ్జూర్ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను జీసీడీఓ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు పలు రికార్డులను పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల వసతుల గురించి అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి మెనూలో కోడిగుడ్డు వడ్డించాల్సి ఉండగా ఎందుకు విద్యార్థులకు ఎందుకు అందించడం లేదని వార్డెన్ శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. ఒకవేళ సరఫరా కాకపోతే విద్యా ర్థుల కోసం ప్రైవేటులో కొనుగోలు చేసి మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. కోడిగుడ్ల సరఫరా విషయమై జీసీడీఓ సదరు కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని మెనో ప్రకారం తప్పనిసరిగా భోజనం విద్యార్థిలకు అందించేలా చూడాలని వార్డెన్ కు ఆదేశించారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్టల్లో సమస్యల గురించి అడిగి తెలుసుకుని నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. ఆమె వెంట ఎస్ఆర్పి వెంకటేశ్వర్, ఉపాధ్యాయులున్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

**హాజీపూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**
హాజీపూర్ మండలం గుడిపేటకు చెందిన ధర్ని రాజేందర్ (40) పాముకాటుతో మృతి చెందినట్లు ఎస్సై స్వరూప్ రాజ్ శుక్రవారం తెలిపారు. ఈ నెల రెండున రాజేందర్ తన ఇంటి వద్ద రోడ్డుపై ఉన్న సమయంలో గుర్తు తెలియని పాము కాటేసింది. వెంటనే అతన్ని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి సంతానం లేదు. భార్య పద్మ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అంబేద్కర్ ఆశయా సాధనే ధ్యేయం

**ఆసిఫాబాద్, జూలై 11 (ప్రభాత సమాచారం)**
అంబేద్కర్ ఆశయాల సాధన కోసం వర్షవాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ పరందాములు అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న వర్షవాస్ కార్యక్రమాల తీరుపై పరిశీలనకు వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి మాట్లాడారు. మూడనమ్మకాలను విశ్వసించకుండా అంబేద్కర్, బుద్ధుడు చూపిన సన్మార్గంలో నవడానికి ప్రజలను సమాయత్తం చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే జిల్లాలో పర్యటన నిర్వహిస్తున్నామన్నారు. బుద్ధుడితో నా ప్రయాణం అనే తెలుగు సాంస్కృతిక నాటకాన్ని ప్రజలు తప్పకుండా చూడాలని కోరారు. అనంతరం జిల్లా కేంద్రంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సూర్యప్రకాష్, బాలాజీ, సునీల్, అశోక్, తుకారాం, తిరుపతి, శ్యాంరావు, జయంత్‌కుమార్, సంతోష్, లక్ష్మణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యం

- కాంగ్రెస్ జెండా మోసిన వారికి గుర్తింపు..
- పార్టీ కోసం కష్టపడి పని చేయాలి..
- పార్టీ కోసం కష్టపడి పని చేస్తే పదవులు వస్తాయి
- రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్




**ఆదిలాబాద్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ జెండా మోసిన వారికి తప్పకుండ పార్టీ గుర్తిస్తోందని, దీనికి తానే ఒక ఉదాహరణ అని రాజ్యసభ సభ్యుడు, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఇన్‌చార్జ్ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సమావేశంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కోసం పనిచేస్తే తప్పకుండ అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు. సమయం వచ్చినప్పుడు అందరికి అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోపక్క ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి



వర్గం 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లులు అమలుకు కేబినెట్ తీర్మానం చేసిందని గుర్తు చేశారు. ప్రజా సేవలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని వివరించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో నియోజకవర్గాల పునరవిభజనతో 153 వరకు పెరగనున్నాయని తెలిపారు. మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు ఉంటాయని తెలిపారు. మాజీ మంత్రి స్వర్గీయ రామచంద్రా రెడ్డి ఆశీర్వాదంతో తాను యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుపొందినట్లు గుర్తుచేశారు. అందరి



ఆమోదం తోనే జిల్లా కమిటీ లో పదవులు ఉంటాయని చెప్పారు. అటు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేయాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తహెర్ బిన్ హందన్ అన్నారు. నాయకులు, కార్యకర్త లు ఐక్యంగా ఉండి పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ను అమలు చేయడం హర్షనీయమన్నారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి భోజరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి, నరేష్ జాదవ్, ఆడే గజేందర్, శ్యామ్ నాయక్, ఇంద్రకరణ్ రెడ్డి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గణేశ్‌రెడ్డి, పసుల చంటి, చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ వేదికపై తెలంగాణ రాష్ట్ర సంస్కృతి-సాంప్రదాయ ప్రదర్శన

**ఉట్నూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 5 నుండి 17 వరకు సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ ట్రైనింగ్ (సి సి ఆర్ టి) నిర్వహిస్తున్న "రోల్ ఆఫ్ పప్పెట్రీ ఇన్ ఎడ్యుకేషన్ ఇన్ లైన్ విత్ ఎన్ ఈ పి - 2020" లో దేశంలోని వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు. శిక్షణలో భాగంగా ఆయా రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయ ప్రదర్శనలో భాగంగా గురువారం తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి రాష్ట్ర పండుగలు రాష్ట్ర చిహ్నాలు, పుణ్యక్షేత్రాలు, సాహిత్యం- కవులు, ప్రసిద్ధమైన, కవులు, రచయితలు, వ్యక్తులు ఇలా తెలంగాణ రాష్ట్ర గొప్ప తనాన్ని చాటి చెప్పేలా ప్రదర్శించిన






ఉపాధ్యాయుల ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలం గాణ రాష్ట్ర నుండి ఉపాధ్యాయులు ఎల్మల ప్రవీణ్ కు మార్ (నిర్మల్), రాజేష్ కుమార్ (ములుగు), రమేష్( జగిత్యాల), విజయ్ కుమార్( జగిత్యాల), ఆర్. దిలీప్ కుమార్ (మంచిర్యాల), రమేష్(యాదాద్రి), ఈశ్వర రావు (వికారాబాద్), స్వప్న(ములుగు), కవిత(మెదక్), సఫియా సుల్తానా (సంగారెడ్డి)లు పాల్గొన్నారు.



# ప్రైవేట్ ఆస్పత్రిపై సీరియస్

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- నక్షత్ర హాస్పిటల్‌కు రూ.20 వేల జరిమానా
- మెడికల్ షాపు లైసెన్స్ సస్పెండ్

**ఆదిలాబాద్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పిటళ్లపై చర్యలకు వైద్యఆరోగ్య శాఖ అధికారులు చర్యలు ప్రారంభించారు. ఆదిలాబాద్ పట్టణంలోని నక్షత్ర హాస్పిటల్ నిర్వాహకులకు రూ.20 వేల జరిమానా పాటు హాస్పిటల్ మెడికల్ షాపు లైసెన్స్‌ను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కలెక్టర్ రాజర్షి షా హాస్పిటళ్లను తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా హాస్పిటల్ నిర్వహణతో పాటు అనుబంధ మెడికల్ షాపులో పలు లోపాలను గుర్తించారు. కార్డియాలజీ డాక్టర్ వివరాలు వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నమోదు చేయకపోవడం, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం ప్రకారం హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం, వాహనాల పార్కింగ్ సదుపాయం లేకపోవడం లాంటి లోపాలు గుర్తించారు. దీంతో పాటు మెడికల్ షాపులో షెడ్యూల్ ఎక్స్ అమ్మకాలకు లైసెన్స్‌లు తీసుకోకపోవడం, ఫార్మసిస్ట్ లేకపోవడం, హెచ్1 రిజిష్టర్ నిర్వహణ, మందు విక్రయాల రసీదులు లేకపోవడం లాంటివి వెలుగు చూశాయి. హాస్పిటల్ నిర్వాహకులు నిబంధనలు పాటించకపోవడంతో జిల్లా వైద్యశాఖ అధికారులు రూ. 20 వేల జరిమానా విధించడంతో పాటు మెడికల్ షాపు లైసెన్స్‌ను రద్దు చేశారు. జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్ వైద్యుల వివరాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి చికిత్సలు అందించే డాక్టర్ల విద్యార్హతలు, సమ్మతి పత్రాలు జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. హాస్పిటల్ నిర్వహణ పీసీపీఎన్‌డీటీ చట్టం, హాస్పిటల్ ఎస్టాబిల్స్ మెంట్ నియమావళి ప్రకారం ఉండాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# అనాధ యువతికి 10వేల ఆర్థిక సహాయం అందజేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, జూలై 11 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండలంలోని ఘన్ పూర్ గ్రామానికి చెందిన కోవ శ్యామల తల్లితండ్రులు కోవ లచ్చు,రూపాబాయి ఏడాది కాలంలో ఇద్దరు మృతి చెందారు.ఆర్థిక పరిస్థితులు బాగాలేని కారణంగా శ్యామల ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను కలసి తన గోడును వినిపించింది.వెంటనే స్పందించిన వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు - ఎమ్మెల్యే తనవంతుగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అధైర్య పడొద్దని, అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

